ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# భూముల అమ్మకంలో బిఆర్ఎస్‌తో పోటీ

హైదరాబాద్: తెలంగాణలో భూములు, మద్యం విక్రయాలు, అప్పులతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. భూముల అమ్మకంలో భారాసతో కాంగ్రెస్ పోటీ-పడుతోందన్నారు. హెచ్‌సీయూ అంశంలో తనపై కేసు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధమని తెలిపారు. అర్ధరాత్రి ఫ్లడ్ లైట్లు పెట్టి చెట్లను నరికిన ప్రభుత్వాలను చూశామా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. భాజపా రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు తొందరేమీ లేదని కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికకు మరో వారం రోజుల సమయం పట్టే అవకాశముందని తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి ప్రతిపాదనల్లో తన పేరు లేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తమిళనాడులో ఎన్డీఏను పునరుద్ధరించామని.. తెలంగాణలోనూ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ తమ పార్టీ నేత అని.. ఆయన అంశంపై అంతర్గతంగా చర్చించుకుంటామని తెలిపారు.

మీడియాతో జరిగిన చిట్‌చాట్ సందర్భంగా పలు కీలక అంశాలపై స్పందించారు. తనను జాతీయ అధ్యక్షుడిగా నియమించనున్నట్టు వస్తున్న ప్రచారాలను ఖండిస్తూ.. ఇప్పటి వరకు దక్షిణాదిలో కేవలం రెండు రాష్ట్రాలకే అధ్యక్షుల నియామకం జరిగిందని, నన్ను జాతీయ అధ్యక్షుడిగా చేయాలన్న ప్రతిపాదన ఎక్కడా లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశం ప్రస్తుతం పార్టీలో కానీ, కేంద్ర ప్రభుత్వంలో కానీ చర్చలో లేదని తెలిపారు. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలను అనుసరించి భవిష్యత్తులో బీజేపీ తగిన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో భూముల అమ్మకం ద్వారా ప్రభుత్వాన్ని నడపాలనే పద్ధతికి తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. భూములు అమ్మడం, అప్పులు చేయడం, మద్యం అమ్మకాలు... ఇవే ఆదాయం సమకూర్చే మార్గాలుగా ఈ ప్రభుత్వం భావిస్తోంది అంటూ ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే పని చేసింది.. ఇప్పుడు కాంగ్రెస్ అదే మార్గాన్ని అనుసరిస్తోందని విమర్శించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని చెట్ల కొట్టడంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒక్క చెట్టును కొట్టాలన్నా అనుమతి అవసరం. కానీ, ప్రభుత్వం చట్టాలను ఉల్లంఘిస్తూ హెచ్‌సీయు భూముల్లో చెట్లను కూల్చుతోందని విమర్శించారు. అటవీ ప్రాంతంలో జంతువులు ఉన్నాయని, తాను ట్విట్టర్‌లో పెట్టిన పోస్ట్‌కు కట్టు-బడి ఉన్నానని స్పష్టం చేశారు. అక్కడ జంతువులు ఉంది అవాస్తవమా అంటూ ప్రశ్నించారు. అలాగే, ఈ భూముల వెనుక మా ఎంపీ ఉంటే ఆ పేరును బయటపెట్టండని, ఎవరు అయినా తప్పు చేస్తే శిక్ష పడాల్సిందే అంటూ ఘాటుగా వ్యాఖ్యా నించారు. యూనివర్సిటీ- అధికారులు కూడా ఈ భూములు హెచ్‌సీయువే అని స్పష్టంగా చెబుతున్నారని గుర్తు చేశారు. అలాగే హైదారాబాద్ లో ఉన్న పలు బిల్డింగ్ ల్లో ఎ÷-లాట్ లు ఖాళీగా ఉన్నాయి.. వాటిని కొనేందుకు ఎవరు రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేము పోరాడడం లేదు.. అక్కడ గ్రీనరీ అలానే ఉండాలని మా పోరాటమని అన్నారు. ఐఈ÷ఖ లో జంతువులు ఉన్న మాట వాస్తవం.. నా మీద కేసు పెట్టిన ఎదుర్కోవడానికి నేను సిద్దం, ఎప్పుడు ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోతుందని అన్నారు. వేరే రాష్ట్రం వ్యాపారస్తులు ఇక్కడ ప్రభుత్వాన్ని కూల్చుతారు వారికేమి పని.. వక్ఫ్ చట్టం పై ఆందోళన చేయడం అంటే భూ బకాసురులకు వత్తాసు పలికినట్టే అని వ్యాఖ్యానించారు. ఎంఐఎం కబ్జా దారులను పోగేసి ఆందోళన చేస్తుందని, కాకపోతే పేద ముస్లిములకు మాత్రమే ఆందోళన

చేసే హక్కు వాళ్లకు ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం వల్ల ఏమీ నష్టమో చెప్పాలని.. ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం జరగదని, వక్ఫ్ చట్టం పైన మేము మా మేనిఫెస్టోలో పెట్టే చేశామని తెలిపారు. ఇక్కడ కూడా మైనారిటీ- వర్గాల్లోకి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నామని, ఈ నెల 17న సన్నాహక సమావేశం ఉందని తెలిపారు. ముస్లిం ప్రార్థన మందిరాలకు వక్ఫ్ బోర్డు కు సంబంధం లేదని, మజీదుల ద్వారా వచ్చే ఆదాయంతో వక్ఫ్ బోర్డు నడవదన్నారు. ఎన్నికలన్నప్పుడు ఓటర్లందరిను కలుస్తాం.. బిఆర్ఎస్, కాంగ్రెస్, ఈ పార్టీ.. ఆ పార్టీ.. అని కాకుండా అందరినీ ఓట్లు-అడుగుతామని అన్నారు. ఏ పార్టీ అధికారం లోకి వచ్చిన ఆ పార్టీ పక్కన చేరి ఎంఐఎం ప్రాభల్యం పెంచుకుంటు-ందని అన్నారు. ఎంఐఎం చిన్నగా న్యూ సిటీ- లోకి వచ్చిందని.. ఎర్రగడ్డ, బొరబండ లాంటి చోట్ల ఆ పార్టీ కార్పొరేటర్ లు గెలిచారని అన్నారు. భవిష్యత్ లో హైదారాబాద్ ను కబ్జా చేసే ప్రయత్నం ఆ పార్టీ చేస్తుందని కీలక వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లకి బిగ్ బాస్ అసదుద్దీన్ ఒవైసీ అని కామెంట్ చేసారు.

# కెసిఆర్ ఆదేశాలతోనే కొత్త పలుకులు

**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీకి, ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజలు మద్దతిచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలని పలువురు కోరుతున్నారంటూ భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వారం నుంచే అధికార దాహంతో కూల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీలు, మతాలు, కులాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని పొంగులేటి తెలిపారు. అర్హులైన అందరికీ సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై ఇప్పటికే జీవోను విడుదల చేశామన్నారు. 'భూభారతి' వచ్చాక కొత్త ప్రభాకర్‌రెడ్డి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. గతంలో అక్రమంగా భూములు కొల్లగొట్టారు. వాటిని భూభారతి ద్వారా ప్రభుత్వం తిరిగి తీసుకుంటుంది. అందుకే ఆయన భయాందోళనకు గురవుతున్నారు. కేసీఆర్ సూచన మేరకే ప్రభాకర్‌రెడ్డి ఆ వ్యాఖ్యలు చేశారు. 400 ఎకరాల భూమిని

ప్రభుత్వం వెనక్కి తీసుకోవడాన్ని భారాస నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. భూభారతితో పేదల ఆస్తులను తిరిగి పేదలకు పంచుతాం. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూలుస్తామని పగటి కలలు కంటున్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి కేసీఆర్ ఆత్మ. ఈ ప్రభుత్వంపై మొదటి నుంచి కుట్రలు జరుగుతున్నాయి. వెంటనే సీఎం అయిపోవాలని తండ్రి, కుమారుడు చూస్తున్నారని పొంగులేటి వ్యాఖ్యానించారు. భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఖండించారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలనే యత్నాన్ని కుట్రకోణంగా భావిస్తున్నామన్నారు. ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలపై విచారణ జరిపించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరతామని చెప్పారు. కుట్రకోణం ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# కెసిఆర్ ఆదేశాలతోనే కొత్త పలుకులు

**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీకి, ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజలు మద్దతిచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలని పలువురు కోరుతున్నారంటూ భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వారం నుంచే అధికార దాహంతో కూల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీలు, మతాలు, కులాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని పొంగులేటి తెలిపారు. అర్హులైన అందరికీ సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై ఇప్పటికే జీవోను విడుదల చేశామన్నారు. 'భూభారతి' వచ్చాక కొత్త ప్రభాకర్‌రెడ్డి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. గతంలో అక్రమంగా భూములు కొల్లగొట్టారు. వాటిని భూభారతి ద్వారా ప్రభుత్వం తిరిగి తీసుకుంటుంది. అందుకే ఆయన భయాందోళనకు గురవుతున్నారు. కేసీఆర్ సూచన మేరకే ప్రభాకర్‌రెడ్డి ఆ వ్యాఖ్యలు చేశారు. 400 ఎకరాల భూమిని

ప్రభుత్వం వెనక్కి తీసుకోవడాన్ని భారాస నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. భూభారతితో పేదల ఆస్తులను తిరిగి పేదలకు పంచుతాం. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూలుస్తామని పగటి కలలు కంటున్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి కేసీఆర్ ఆత్మ. ఈ ప్రభుత్వంపై మొదటి నుంచి కుట్రలు జరుగుతున్నాయి. వెంటనే సీఎం అయిపోవాలని తండ్రి, కుమారుడు చూస్తున్నారని పొంగులేటి వ్యాఖ్యానించారు. భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఖండించారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలనే యత్నాన్ని కుట్రకోణంగా భావిస్తున్నామన్నారు. ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలపై విచారణ జరిపించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరతామని చెప్పారు. కుట్రకోణం ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# ఢిల్లీ కాలుష్యానికి చెక్ పెట్టాల్సిందే

న్యూఢిల్లీ: దేశ రాజధానిలో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయిలో ఉండటంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యంగా శిలాజ ఇంధనాలు తగ్గించాలని, ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు మళ్లాలని ఆయన సూచించారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ...ఢిల్లీ కాలుష్యానికి చెక్ పెట్టేందుకు ప్రజలు కూడా బాధ్యతగా ముందుకు రావాలన్నారు. పెట్రోల్, డీజిల్ కాలుష్యానికి ప్రధాన కారణాలు కాబట్టి వాహనాల్లో ఉపయోగించే ఇంధనంలో మార్పు అవసరమన్నారు. మనం దాదాపు రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటు-న్నామని.. వాటికి ప్రత్యామ్నాయ ఇంధనాలు వినియోగించాల్సిన సమయం వచ్చిందన్నారు. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకువెళ్తున్న భారత్ రవాణా, విద్యుత్, నీరు, కమ్యూనికేషన్ రంగాలలో ప్రపంచస్థాయి సదుపాయాలను కల్పించడంపై దృష్టిపెడుతోందన్నారు. దిల్లీలో మూడ్రోజులు ఉంటే జబ్బు చేయడం ఖాయమని అన్నారు. కాలుష్యం విషయంలో దిల్లీ, ముంబయి రెడ్‌జోన్‌లో ఉన్నాయని తెలిపారు. దిల్లీలో పరిస్థితి ఇలాగే కొనసాగితే అక్కడి ప్రజల ఆయుర్దాయం 10 ఏళ్లకు తగ్గుతుందని.. వైద్య పరిశోధనను ఉటంకిస్తూ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాష్ట్రాలలో మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక వ్యవస్థకు ఏవిధంగా ప్రాధాన్యం ఇస్తామో అలాగే పర్యావరణాన్ని కూడా ముఖ్యమైన విషయాల్లో ఒకటిగా పరిగణించాలన్నారు. కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి రహదారుల మౌలిక సదుపాయాల కల్పన కూడా ఓ పరిష్కారంగా పని చేస్తుందని గడ్కరీ పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల లాజిస్టిక్ ఖర్చులు 12 శాతం లోపు ఉంటే మన ఖర్చులు 16శాతం వరకు ఉన్నాయని.. 2026 చివరి నాటికి వాటిని సింగిల్ డిజిట్‌కు తగ్గించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఐక్యూ ఎయిర్ కాలుష్యంపై రూపొందించిన 'ద వరల్డ్ ఎయిర్ క్వాలిటీ- రిపోర్ట్ 2024' నివేదిక ఇటీవల విడుదలైంది. దీని ప్రకారం.. ప్రపంచంలో అత్యధికంగా కాలుష్యం వెలువడే 20 నగరాల్లో 13 భారత్‌లోనే ఉన్నాయి. అస్సాంలోని బైర్నీహాట్ నగరం తొలిస్థానంలో నిలవగా.. తరువాతి స్థానాల్లో దిల్లీ, ఇతర నగరాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యపూరిత రాజధానిగా దిల్లీ తొలి స్థానంలో కొనసాగుతున్నట్లు ఈ నివేదిక తెలిపింది. ఈ కాలుష్యం వల్ల అక్కడి ప్రజల ఆయుర్దాయం దాదాపు 5.2 సంవత్సరాలు తగ్గినట్లు అంచనా వేసింది. 2009 నుంచి 2019 వరకు భారత్‌లో ప్రతి ఏడాది కాలుష్య సంబంధిత వ్యాధుల వల్ల దాదాపు 1.5 మిలియన్ల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నట్లు- గతేడాది విడుదలైన లాన్సెట్ ఎ÷-లానెటరీ హెల్త్ అధ్యయనం పేర్కొంది.

# పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదు

చూసుకుంటుందని తెలిపారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానందే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని అన్నారు. మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చరించారు. అలాగే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ సోషల్‌మీడియా వాడటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని సూచించారు.

రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. పలువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు తెలుస్తోంది. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. దీనిపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని సీఎం తేల్చి చెప్పారు. మంత్రి పదవులపై ఒకరికి మించి మరొకరు లీకులు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన సీఎం.. ఇష్టం వచ్చినట్లు- మాట్లాడితే మంత్రి పదవులు రావన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా పని చేసుకోవాలని సూచించారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై కొందరు ఆశావహులు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఏకంగా హుకుం జారీ చేశారు. మరోవైపు..



మంత్రి పదవి విషయంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇలా మంత్రి వర్గ విస్తరణపై ఆశవహులు బహిరంగంగ మాట్లాతుండటంతోనే తాజాగా

జరిగిన సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో పర్యటించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించాలి. నేను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకమవుతా. ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మి.. బుల్డోజర్లు పంపిస్తున్నారని ప్రధాని మాట్లాడుతున్నారు. భాజపా, భారాస కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయి. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుంది. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలి. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తెలంగాణ మోడల్‌పై దేశంలో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే భాజపా, భారాస ఒక్కటయ్యాయి. సన్నబియ్యం మన పథకం.. మన పేటెంట్, మన బ్రాండ్. భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క,పొంగులేటి, శ్రీధర్ బాబు, పొన్నం, పిసిస చీఫ్ మహేశ్కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు



కామారెడ్డి: ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటాం.. బెదిరింపులకు పాల్పడేవారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేదే లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు. బాన్సువాడలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో కవిత పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు- తెలిసింది. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదు. కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేదే లేదు. వాళ్ల తాతలు, ముత్తాతలు, జేజమ్మలు ఎవరు దిగొచ్చినా కూడా భయపడేవాళ్లెవరూ లేరు ఇక్కడ అని ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. మాట తప్పడం... మడమ తిప్పడమే కాంగ్రెస్ నైజం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సంతకాలు పెట్టిన గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి పంచి ఓట్లేయించుకున్నారు. ఇప్పుడు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టు-కున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని కవిత విమర్శించారు. ప్రతీ ఇంటి నుంచి ఒకరు రజతోత్సవ సభకు రావాలి. తెలంగాణ గడ్డ మీద అగ్గిపెట్టించి రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. నలిగిపోయిన ఆత్మగౌరవాన్ని రెపరెపలాడించింది బీఆర్ఎస్ పార్టీ. స్వతంత్ర దేశంలో లక్ష్యాన్ని చేరిన ఏకైక పోరాటం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ఉద్యమం మాత్రం. వీరులు మాత్రమే లక్ష్యం చేరే వరకు పోరాటం చేస్తారు... అది కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైంది. ప్రజాస్వామ్య పంథాను నమ్ముకొని హింసాయుతంగా పోరాటం చేసి తెలంగాణ సాధించాము. త్యాగాలతో తెలంగాణ కోసం కేసీఆర్ మొదటి అడుగు వేశారు. కేంద్ర మంత్రి పదవిని సైతం గడ్డిపోచలా వదిలేసిన ఘనత కేసీఆర్‌ది. ఎవరో భిక్షపెడితేనో, ఎవరో దయదలచి ఇస్తే తెలంగాణ రాలేదు. కేసీఆర్ త్యాగం, కృషి, పోరాటపటిమ వల్ల తెలంగాణ సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణలో కటిక చీకటి వస్తుంది, నక్సలైట్ల రాజ్యం వస్తుందని అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత వెలుగు జిలుగుల తెలంగాణను తయారు చేసుకున్నాం. కోటి ఎకరాల మాగాణను తయారు చేసుకున్నాం. సాగు నీళ్ల పన్ను మాఫీ చేసిన వ్యక్తి కేసీఆర్. రైతు బంధు, రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను కేసీఆర్ చేపట్టారని వివరించారు. చివరి గింజ వరకు వడ్లు కొని కేసీఆర్ చరిత్ర సృష్టించారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం అదే పార్టీ అని కవిత విమర్శించారు. ఏడాదిన్నర పాలన లోనే ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

# విశాఖలో... ఐటి విస్తరణకు పెద్దపీట



46వ అథారిటీ- నిర్ణయాలకు సైతం మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్ల అంశాలపైనా మంత్రులు పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదం తెలిపారు. ఎల్ వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ అంగీకరించింది.

అలాగే రూ.30,667 కోట్ల పెట్టుబడులతో 16 సంస్థల ఏర్పాటుకు ఇటీవల పెట్టుబడుల ప్రోత్సాహక మండలి5వ సమావేశంలో నిర్ణయించారు. వీటి ద్వారా 32,133 మందికి ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. కాగా, ఈ పనులకు కూడా ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయాలను నిమ్మల రామానాయుడు మీడియాకు వివరించారు. త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలోగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 26న మత్స్యకార భరోసా సాయం కింద లబ్ధిదారులకు రూ.20వేలు పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రంలో టీసీఎస్ విస్తరణకు భూమి కేటాయించాలని నిర్ణయించాం. ఐటీని విస్తరించేందుకు మంత్రి లోకేశ్ ప్రయత్నిస్తున్నారు. భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాం. గుంటూరులో ఈఎస్ఐ ఆస్పత్రికి ఉచితంగా భూమి ఇవ్వాలని నిర్ణయించాం. గ్రేహౌండ్స్ విభాగానికి కొత్తవలసలో భూమి కేటాయిస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా మంచి రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రజలకు సామాజిక న్యాయం జరిగిందని నిమ్మల రామానాయుడు తెలిపారు. సామాజిక న్యాయం కోసం టీడీపీ పని చేసింది.. ఇప్పుడు ఎన్డీయే కూడా కట్టు-బడి ఉందన్న ఆయన.. ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది.. జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ జరిగింది.. ఆర్డినెన్స్ రెండురోజుల్లో వస్తుంది.. ఆ తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుందన్నారు.. ఇక, ఎన్డీఏ కూటమి వేట నిషేధ సమయంలో మత్స్య కారుల సాయాన్ని పది వేల నుంచి 20 వేలకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుందంటూ మత్స్యకారులకు శుభవార్త చెప్పారు మంత్రి నిమ్మల.. ఈ నెల 26వ తేదీన మత్స్యకారులకు రూ.20 వేల చొప్పు సాయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు అందిస్తారని తెలిపారు.. ఐటీ-సెక్టార్ కి భూములు ఇచ్చే విషయంలో విధానాలు సరళంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాం.. రాజధాని పనులు త్వరితగతిన ప్రారంభించేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు.. రాష్ట్రంలో వైసీపీ కులాలు.. మతాలు.. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తోందని మండిపడ్డారు.. మాజీ సీఎం వైఎస్ జగన్ సారథ్యంలో మతాల మధ్య చిచ్చు పెట్టే కార్యక్రమం జరుగుతోంది. వక్ఫ్ బిల్ పేరుతో ముస్లిం.. పాస్టర్ పేరుతో - క్రైస్తవులు.. గో మరణాల పేరుతో హిందువులను రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నిబంధనలను ఉల్లంఘించే మిల్లర్లను ఉపేక్షించం

విజయవాడ: రైతుకు కష్టం.. నష్టం కలిగితే సహించేది లేదని.. నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తామని.. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా సేకరిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

వివిధ మార్కెట్‌యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ధాన్యపు రాశుల్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్‌లో కనీవిని రీతిలో దాదాపు 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ. 8,300 కోట్లతో ఆరు లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రణాళికాయుతంగా వ్యవహరించి ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమయిందన్నారు. చిన్నచిన్న లోటుపాట్లు- ఉన్నా సరిదిద్దుకొని ముందడుగు వేయడం జరిగిందని, గౌరవ ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 31న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రబీ సీజన్‌కు సంబంధించి మొట్టమొదట నెల్లూరు జిల్లాపై దృష్టిసారించినట్లు తెలిపారు. గత రెండేళ్ల కాలంలో ఆ జిల్లా నుంచి ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదన్నారు. అక్కడి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు తొలిసారిగా 1,30,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని.. ఖరీఫ్ నుంచి రబీకి వచ్చినందున ఇంకా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర మేరకు మిల్లర్లు ధాన్యం సేకరించడం లేదని, అదేవిధంగా తరుగు పేరిట అధిక కోతలు విధిస్తున్నట్లు కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని, ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా నిలిచిందని, గత ప్రభుత్వం వదిలివెళ్లిన రూ. 400 కోట్ల బకాయిలను కూడా చెల్లించడం జరిగిందన్నారు. రైతులు ఇబ్బందిపడేలా మిల్లర్లు వ్యవహరించొద్దన్నారు. ఎన్‌టీ-ఆర్, కృష్ణా జిల్లాల్లో లక్ష మెట్రిక్ టన్నులు అయినా రెండులక్షల మెట్రిక్ టన్నులు అయినా సేకరిస్తామని, రైతులు ఆందోళనతో తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఆర్ఎస్‌కే ద్వారా తమ ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవచ్చని.. ట్రక్ షీట్ ఆధారంగా 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో పడుతుందని మంత్రివర్యులు భరోసా కల్పించారు.ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు సంబంధించి దాళ్వా పంట ఆలస్యమైనందున ఈ-పంటలో నమోదైన ఖరీఫ్‌ని రబీలోకి వచ్చేలా వెసులుబాటు కల్పించాలని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారని.. ఈ మేరకు వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఆ మేరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు.

రబీ కొనుగోళ్లు ప్రారంభమైనా అకాల వర్షాల వల్ల రైతులు కొంత ఇబ్బందికర పరిస్థితుల్లో తడిస్తే ధాన్యం పాడవుతుందనే ఉద్దేశంతో త్వరత్వరగా మిల్లులకు పంపించాలనుకోవడం.. దాన్ని ఆసరాగా చేసుకొని కొందరు మిల్లర్లు రైతులను ఇబ్బందిపెడుతున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈ నేపథ్యంలోనే మంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, బుడమేరు వల్ల నష్టం వాటిల్లినా ఈసారి చాలా ఎక్కువ దిగుబడి వచ్చిందని, ప్రకృతి సహకరించిందని పేర్కొన్నారు. ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేయడం జరుగుతుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని శాసనసభ్యులు స్పష్టం చేశారు.

# వివేకా హత్యకేసులో కీలకపరిణామం

**న్యూఢిల్లీ:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు పై మంగళవారం సుప్రీంకోర్టు కీలక విచారణ జరిపింది. వివేకా హత్య కేసులో నిందితుడు గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని సునీతా రెడ్డి సుప్రీంలో పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై సీజేఐ సంజీవ్ ఖన్నా ధర్మాసనం ముందు విచారణ జరిగింది. వివేకా హత్య కేసులో గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి పాత్ర ఏమిటని సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు. వివేకా హత్య జరిగిన తరువాత గాయాలు కనపడకుండా కట్లు కట్టి, గుండెపోటుగా చిత్రీకరించిన వారిలో ఉదయ్ కుమార్ రెడ్డి ఒకరని సునీతా తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో సుప్రీం కోర్టు ఉదయ్ కుమార్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది. అవినాశ్ రెడ్డితో పాటు మిగతా వారి బెయిల్ రద్దుకు సంబంధించిన పిటీషన్లతో ఈ పిటీషన్‌ను జతచేయాలని సూచిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం వాయిదా వేసింది. కాగా వైఎస్ వివేకా హత్య కేసు విచారణలో ఏం జరుగుతోందని తెలంగాణ హైకోర్టు సీబీఐని ప్రశ్నించింది. గత 19 నెలలుగా సీబీఐ కోర్టులో విచారణ ఒకే దశలో ఉందని.. ముందుకు కదలడం లేదని వ్యాఖ్యానించింది. 'సీఆర్పీసీ 207 (ప్రాసిక్యూషన్ పత్రాల కాపీలను నిందితులకు అందజేయడం) దశ దాటడానికి ఇంకా ఎన్నేళ్లు పడుతుంది.. సీబీఐ సమర్పించిన హార్డ్‌డిస్కులలోని మొత్తం 13 లక్షల పత్రాలలో దాదాపు 11 లక్షలు తెరవడానికి ఇంకా ఎంత సమయం పడుతుంది' అని అడిగింది.

# సీఎం రేవంత్ రెడ్డికి తప్పిన ప్రమాదం అసలు విషయం ఇదే:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. హైదరాబాద్ నోవాటెల్ హోటల్?లో రేవంత్ రెడ్డి ఎక్కిన లిఫ్ట్‌లో స్వల్ప అంతరాయం ఏర్పడింది. ఓవర్ వెయిట్‌తో ఉండాల్సిన ఎత్తు కంటే లిఫ్ట్ లోపలికి దిగిపోయింది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి సహా అధికారులు, సిబ్బంది ఆందోళన చెందారు. ఏం జరుగుతుందో అర్థంకాక కాసేపు అయోమయానికి గురయ్యారు. అనంతరం పెద్ద ప్రమాదం ఏమీ లేదని తెలుసుకుని లిఫ్ట్ నుంచి బయటకు వచ్చేశారు. అనంతరం మరో లిఫ్ట్‌లో ముఖ్యమంత్రిని అధికారులు తరలించారు. సీఎల్పీ సమావేశం సందర్భంగా నోవాటెల్ హోటల్ వద్దకు సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్‌లు, కొంతమంది ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి ఆహ్వానం పలికి హోటల్ లోపలికి తీసుకెళ్లారు. అయితే పై అంతస్తుకు వెళ్లే క్రమంలో 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో రేవంత్ రెడ్డితోపాటు 13 మంది ఎక్కారు. దీంతో లిఫ్ట్ ఉండాల్సిన స్థానం కంటే కిందికి కుంగిపోయింది. వెంటనే అలారం మోగడంతో అధికారులు, హోటల్ సిబ్బంది అప్రమత్తం అయ్యారు. హుటాహుటిన లిఫ్ట్ వద్దకు పరుగులు పెట్టారు. అనంతరం సీఎం సహా అందరినీ లిఫ్ట్ నుంచి బయటకు తీసుకువచ్చారు. అనంతరం మరో లిఫ్ట్‌లో సమావేశం జరుగుతున్న సెకండ్ ఫ్లోర్‌కు తీసుకెళ్లారు. రేవంత్ రెడ్డి ప్రమాదం నుంచి తప్పించుకోవడంతో ఎమ్మెల్యేలు, అధికారులు, హోటల్ సిబ్బంది అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# అగ్నిమాపక వారోత్సవంలో భాగంగా మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలోని

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



Yppm school నందు తహశిల్దార్ జ్యోతి రత్నకుమారి, MPDO మహబూబ్ ఖాన్ ల ఆధ్వర్యంలో విపత్తుల సంభవించినప్పుడు పాటించవలసిన నియమాల కు సంబంధించి జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం ఇన్చార్జ్ అధికారి శ్రీనివాసులు అజ్ఞ ప్రమాదాలు సంభవించినప్పుడు భయపడకుండా ఎలా ప్రమాదాలను నివారించవచ్చు అన్న అంశాన్ని ప్రాక్టికల్గా చేసి చూపించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు భయాన్ని వీడి తెలివిగా గ్యాస్ సిలిండర్ ను ఎలా ఆఫ్ చేసి మంటలను అదుపు చేయవచ్చో అగ్నిమాపక శాఖ విపులంగా వివరించారు. కార్యక్రమంలో పలు శాఖలకు సంబంధించిన అధికారులతో పాటు ఆయా శాఖల సిబ్బంది సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా

**ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు చెక్కులు అందజేత:**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



మంత్రులతో కలిసి వివిధ జిల్లాలలో ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులలో బేస్ మెంట్ లెవెల్ పూర్తి చేసిన లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కును అందజేశారు.

సిద్దిపేట జిల్లా నుండి బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసిన లబ్ధిదారులలో ఎంపికైన వారు. కోహెడ మండలం పోరెడ్డి పల్లి గ్రామం దబ్బెట రాజవ్వ, సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామం గోపగాని లచ్చవ్వ వీరిరువురికి ముఖ్యమంత్రి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ కి సీఎం అందించిన చెక్కులు చూపిస్తూ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా చెక్కులు స్వీకరించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. సీఎం గారి చేతుల మీదుగా చెక్కులు స్వీకరించిన ఇద్దరు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు పతకం మొదలైన తర్వాత 2667 ఇండ్ల మంజూరు, 606 ఇందిర ఇండ్లు ముగ్గు పోసారని, 156 బేస్ మెంట్ లెవెల్ పూర్తయ్యాయనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ పీడీ దామోదర్ రావు, ఆయా మండల ఎంపీడీవోలు పంచాయతీరాజ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ఈటీవీలో ప్రసారం అయ్యే రంగుల రాట్నం సీరియల్ షూటింగ్ లో పాల్గొన్న చాగలమర్రి యువకుడు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు.......

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో ఓ ప్రవేట్ జాబ్ చేసుకుంటూ తనదైన శైలిలో నటన రూపంలో చిన్న చిన్న విభిన్న పాత్రలు పోషిస్తూ షార్ట్ ఫిల్మ్ లలో చురుగ్గా పాల్గొనేవాడు. మల్లెమాల ప్రొడక్షన్ లో ఈటీవీ లో ప్రతి రోజు రాత్రి 7.30 నిమిషాలకు ప్రసారమయ్యే రంగుల రాట్నం సీరియల్ లో రామోజీ ఫిలిం సిటీలో చిత్రీకరణ జరుగుతుండగా ఆదివారం వల్లంకొండు సాయి సుదర్శన్ రావు ఆ సీరియల్ చిత్రీకరణలో పాల్గొన్నాడు. వల్లంకొండు సాయి మాట్లాడుతూ నేను నటించిన సీరియల్ ఎపిసోడ్ టెలికాస్ట్ అవ్వడానికి దాదాపుగా 15 రోజులు పడుతుందని అందులో నేను కనిపిస్తాను అని చెప్పడంతో గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# ఇన్వెస్టర్లను నిండా ముంచిన రిలయన్స్, ఎస్‌బీఐ షేర్లు..



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు కిందటి వారం భారీ నష్టాల్ని నమోదు చేసిన సంగతి తెలిసిందే. భారీ కరెక్షన్‌కు గురయ్యాయి. స్మా క్యాప్, మిడ్ క్యాప్ స్టాక్స్ ధరలు భారీగా పెరగడం అనుమానాలకు తావిస్తుందని సెబీ ఛైర్‌పర్సన్ స్వయంగా చెప్పడం సహా ప్రాఫిట్ బుకింగ్ నేపథ్యంలో స్టాక్స్ భారీగా పతనమయ్యాయి. దీంతో ఇన్వెస్టర్లు భారీగా నష్టపోయారు. రిలయన్స్, ఎస్బీఐ, ఎల్ఐసీ వంటివాటి వాటానే దీంట్లో ఎక్కువ. స్టాక్ మార్కెట్లలో చాలా వరకు చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్ల ధరలు ఇటీవలి కాలంలో బుడగల్లా పెరుగుతూ వస్తున్నాయని.. ఇది అసలే సహేతుకంగా అనిపించట్లేదని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బచ్ కొద్దిరోజుల కింద మాట్లాడారు. దీంతో స్టాక్ మార్కెట్లు గత వారం కరెక్షన్‌కు గురైన సంగతి తెలిసిందే. మరోవైపు అంతకుముందు స్టాక్ మార్కెట్ సూచీలు రికార్డు గరిష్టాలకు చేరిన క్రమంలోనే ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు (ప్రాఫిట్ బుకింగ్) పాల్పడ్డారు. దీంతో పలు హెవీవెయిట్ షేర్లు కిందటి వారం భారీగా పతనమయ్యాయి. ఒక్క వారం వ్యవధిలోనే ఇన్వెస్టర్లకు భారీ నష్టం వాటిల్లింది. మార్కెట్ విలువ పరంగా భారత్‌లోని టాప్ 10 కంపెనీల్లో 5 కంపెనీల మార్కెట్ విలువనే ఏకంగా రూ. 2.23 లక్షల కోట్లు పతనమైంది. వీటిల్లో ఎక్కువగా భారత అపర కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎక్కువగా నష్టపోయింది. ఆ తర్వాత ప్రభుత్వ సంస్థలైన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నాయి. కిందటి వారం బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెన్సెక్స్ 1.99 శాతం లేదా 1475.96 పాయింట్లు పడిపోయింది. టాప్-10 కంపెనీల్లో నష్టపోయిన కంపెనీల జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంకు, ఎల్ఐసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా హిందుస్థాన్ యూనీలివర్ ఉన్నాయి. ఇదే సమయంలో మార్కెట్లు పతనమైనా.. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, ఐటీసీ లాభపడ్డాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ మాత్రమే అత్యధికంగా వారం వ్యవధిలో రూ. 81,763.35 కోట్ల మార్కెట్ క్యాప్ కోల్పోయింది. అంటే ఇన్వెస్టర్లు దీంట్లో పెట్టుబడులు పెట్టి ఇంత మొత్తం నష్టపోయారన్నమాట. ప్రస్తుతం ఎంక్యాప్ రూ. 19.19 లక్షల కోట్లకు చేరింది. ఎల్ఐసీ మార్కెట్ విలువ రూ. 63 వేల కోట్లు తగ్గి.. రూ. 5.84 లక్షల కోట్లకు దిగొచ్చింది. ఇక ఎస్‌బీఐ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 50 వేల కోట్లు పతనమై ప్రస్తుతం రూ. 6.53 లక్షల కోట్లకు చేరింది. హిందుస్థాన్ యూనీలివర్ రూ. 21 వేల కోట్లు పడిపోయి రూ. 5.46 లక్షల కోట్లకు వచ్చింది.

**రిలయన్స్, ఎస్బీఐ, ఎల్ఐసీ వంటివాటి వాటానే దీంట్లో ఎక్కువ. స్టాక్ మార్కెట్లలో చాలా వరకు చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్ల ధరలు ఇటీవలి కాలంలో బుడగల్లా పెరుగుతూ వస్తున్నాయని.. ఇది అసలే సహేతుకంగా అనిపించట్లేదని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బచ్ కొద్దిరోజుల కింద మాట్లాడారు.**

ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ విలువ రూ. 6 వేల కోట్లు తగ్గి రూ. 7.57 కోట్లకు చేరింది. వీటికి భిన్నంగా టీసీఎస్ మార్కెట్ విలువ రూ. 38 వేల కోట్లు పెరిగి రూ. 15.25 లక్షల కోట్లకు ఎంక్యాప్ చేరింది. భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ. 11 వేల కోట్లు ఎగబాకి రూ. 6.89 లక్షల కోట్లకు చేరింది. ఐటీసీ మార్కెట్ విలువ రూ. 7 వేల కోట్లు పెరిగి రూ. 5.23 లక్షల కోట్లకు చేరింది. బ్యాంక్ మార్కెట్ క్యాప్ రూ. 4 వేల కోట్లు ఎగబాకి రూ. 11.03 లక్షల కోట్లకు చేరింది.

# కాసులు కురిపించిన స్టాక్ ఇదే.. 10 వేలకు రూ. 6 లక్షల లాభం..



స్టాక్ మార్కెట్లలో దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ ఇచ్చే స్టాక్స్ చాలానే ఉంటాయి. ముఖ్యంగా స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే వారు ఆర్థిక నిపుణుల సలహా తీసుకొని పెట్టుబడులు పెడితే మంచి లాభాలు అందుకోవచ్చు. ఇక మల్టీబ్యాగర్ స్టాక్స్ ఇన్వెస్టర్లకు కాసుల పంట పండిస్తాయి. అలాంటి ఒక మల్టీబ్యాగర్ స్టాక్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రూ. 10 వేల పెట్టుబడిని రూ. 6 లక్షలుగా మలిచింది. మీరు పెట్టుబడులు చేస్తున్నారా? దీని కోసం స్టాక్ మార్కెట్‌ను ఎంచుకుంటున్నారా? దలాల్ స్ట్రీట్‌లో ఇన్వెస్టర్ల సంపదను ఊహించని రీతిలో పెంచిన ఎన్నో స్టాక్స్ ఉన్నాయి. సరైన సమయంలో సరైన స్టాక్ ఎంచుకొని ఇన్వెస్ట్ చేస్తేనే లాంగ్ టర్మ్‌లో మంచి లాభాలు అందుకోవచ్చు. ఆర్థిక నిపుణుల దగ్గర నుంచి సలహాలు తీసుకొని పెట్టుబడులు పెడితేనే రిస్క్ లేకుండా రిటర్న్స్ పొందే అవకాశం ఉంటుంది. కొన్ని స్టాక్స్ ఇటీవల కొంతకాలంగా పనితీరు బాగాలేకపోయినా లాంగ్ టర్మ్‌లో మాత్రం అద్భుతమైన రిటర్న్స్ ఇచ్చిన షేర్లు ఎన్నో మనం గమనించొచ్చు. అలాంటి ఒక 500 స్టాక్ గురించి చూద్దాం. దీంట్లో చిన్న మొత్తంలో పెట్టుబడి లక్షలుగా మారింది. అదే గ్లాస్‌కోట్ లిమిటెడ్. వివిధ పరిశ్రమల కోసం ఈ కంపెనీ గ్లాస్ లైన్డ్ ఎక్విప్‌మెంట్ సహా ఫిల్టర్లు, డ్రైయర్లు వంటి వాటి తయారీలో నిమగ్నమై ఉంది. గత పదేళ్లలో ఈ స్టాక్ ఏకంగా 6 వేల శాతం రిటర్న్స్ ఇచ్చింది. ఈ క్రమంలో రూ. లక్ష పెట్టుబడిని ఈ షేరు రూ. 60 లక్షలు చేసింది. అదే రూ. 10 వేల పెట్టుబడితో కూడా రూ. 6 లక్షల రిటర్న్స్ రావడం విశేషం అని చెప్పొచ్చు. ఈ షేరు కొంతకాలంగా మాత్రం నెగెటివ్‌లో ట్రేడవుతోంది. మార్కెట్లో ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ. 441.45 వద్ద ఉండగా.. నెల వ్యవధిలో 14 శాతం తగ్గింది. 6 నెలల్లో 25 శాతం పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు చూసినట్లయితే 17 శాతానికిపైగా దిగొచ్చింది. ఏడాది కాలంలో కూడా 15 శాతం పతనమైంది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 3.01 వేల కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ట ధర రూ. 698.40 కాగా.. కనిష్ట ధర రూ. 436.80 వద్ద ఉంది. ఆగ్రోకెమికల్స్, స్పెషాలిటీ కెమికల్స్, డైస్, పిగ్మెంట్స్, ఏపీఐ, ఫార్మాష్యూటికల్ ఇండస్ట్రీస్ వంటి రంగాల్లో ఈ కంపెనీ కస్టమర్లు ఉన్నారు. ఇక షేర్‌హోల్డింగ్ ప్యాటర్న్ ప్రకారం ఎక్స్ఛేంజీల్లో ఉన్న సమాచారం మేరకు ప్రమోటర్ల దగ్గరే అత్యధికంగా 67 శాతం వాటా ఉంది. పబ్లిక్ షేర్ హోల్డర్ల వద్ద మిగతా 33 శాతం వాటా ఉంది. పబ్లిక్ షేర్ హోల్డర్లలో మ్యూచువల్ ఫండ్ల వాటా 3.9 శాతం కాగా.. ఫారెన్ ఇన్వెస్టర్ల వాటా 4 శాతంగా ఉంది. ఇక 2023 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ 11 శాతం పెరిగి రూ. 239 కోట్లుగా నమోదైంది. ఇక నికర లాభం 12 శాతం ఎగబాకి రూ. 28.7 కోట్లకు చేరింది. ప్రస్తుతానికి ఈ స్టాక్ టార్గెట్ ప్రైస్‌ను బ్రోకరేజీ సంస్థలు పెంచుతున్నాయి.

# స్పెషల్ స్కీమ్ తెచ్చిన బ్యాంక్.. వారికి అత్యధికంగా 9 శాతం వడ్డీ..



**అధిక ద్రవ్యోల్బణం నుంచి తప్పించుకు నేందుకు, ఆర్థిక మాంద్యం దరిచేరకుండా చూసేందుకు రెపో రేటును 4 శాతం నుంచి ఏకంగా 250 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో చాలా బ్యాంకులు కూడా లోన్ వడ్డీ రేట్లు పెంచి ఇదే సమయంలో డిపాజిట్లపైనే అధిక వడ్డీ ఆఫర్ చేశాయి. ఇంకొన్ని బ్యాంకులు కస్టమర్లను ఆకర్షించేందుకు లిమిటెడ్ పీరియడ్ ఆఫర్ కింద అధిక వడ్డీ రేటుతో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని కూడా ప్రారంభిం చాయి. ఇక ఇప్పుడు ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒకటి స్పెషల్ ఎఫ్‌డీ తీసుకొచ్చింది. దీని వివరాలు చూద్దాం. ఇతర బ్యాంకులతో పోల్చి చూస్తే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు పై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తాయి.**

కొంతకాలంగా చాలా బ్యాంకులు కూడా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ బ్యాంకుల కంటే ప్రైవేట్ బ్యాంకులు ఎక్కువ వడ్డీ అందిస్తుంటే.. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ఇంకా ఎక్కువ వడ్డీనే ఆఫర్ చేస్తుండటం గమనించొచ్చు. ఇప్పుడు ఒక స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ స్పెషల్ డిపాజిట్ తీసుకురాగా.. దీనిపైనే అధిక వడ్డీ వస్తోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2022 మార్చి నుంచి 2023 మే వరకు దాదాపు సంవత్సర కాలంలోనే రెపో రేట్లను భారీగా పెంచుకుంటూ పోయింది. అధిక ద్రవ్యోల్బణం నుంచి తప్పించుకు నేందుకు, ఆర్థిక మాంద్యం దరిచేరకుండా చూసేందుకు రెపో రేటును 4 శాతం నుంచి ఏకంగా 250 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో చాలా బ్యాంకులు కూడా లోన్ వడ్డీ రేట్లు పెంచి ఇదే సమయంలో డిపాజిట్లపైనే అధిక వడ్డీ ఆఫర్ చేశాయి. ఇంకొన్ని బ్యాంకులు కస్టమర్లను ఆకర్షించేందుకు లిమిటెడ్ పీరియడ్ ఆఫర్ కింద అధిక వడ్డీ రేటుతో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని కూడా ప్రారంభిం చాయి. ఇక ఇప్పుడు ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒకటి స్పెషల్ ఎఫ్‌డీ తీసుకొచ్చింది. దీని వివరాలు చూద్దాం. ఇతర బ్యాంకులతో పోల్చి చూస్తే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు పై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తాయి. ఇంకా స్పెషల్ స్కీమ్స్‌పై అంతకుమించి వడ్డీ పొందొచ్చు. మరోవైపు సాధారణ ప్రజలతో పోలిస్తే సీనియర్ సిటిజెన్లకు ఎక్కువ వడ్డీ వస్తుంది. చాలా బ్యాంకుల్లో ఇది వారితో పోలిస్తే 50 బేసిస్ పాయింట్లు ఎక్కువే ఉంటుంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 15 నెలల కాలపరిమితితో ఒక ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనిపై రెగ్యులర్ సిటిజెన్లకు అత్యధికంగా 8.50 శాతం వడ్డీ అందిస్తుండగా.. అదే సీనియర్ సిటిజెన్లకు అయితే మరో 50 బేసిస్ పాయింట్లు ఎక్కువ చేసి 9 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఈ మేరకు బ్యాంక్ తాజాగా అధికారిక ప్రకటనలో వెల్లడించింది. రూ. 2 కోట్ల లోపు డిపాజిట్లపై ఇది వర్తిస్తుంది. స్వల్పకాలంలో డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆశించే వారి కోసం ఈ స్కీమ్ తీసుకొచ్చినట్లు బ్యాంక్ స్పష్టం చేసింది.

రూ. లక్ష డిపాజిట్ చేస్తే..

ఇక 15 నెలల వ్యవధిపై రూ. లక్ష డిపాజిట్ చేస్తే రెగ్యులర్ సిటిజెన్లకు 8.50 శాతం వడ్డీ రేటు ప్రకారం రూ. 10,253 వడ్డీ పొందుతారు. మొతం చేతికి 15 నెలల్లో రూ. 1,10,253 వస్తుంది. ఇదే సీనియర్ సిటిజెన్ల విషయానికి వస్తే.. 9 శాతం వడ్డీ ప్రకారం 15 నెలల్లో రూ. లక్ష డిపాజిట్‌పై రూ. 10,853 వడ్డీ అందుతుంది. చేతికి మొత్తం రూ. 1,10,853 వస్తుంది. ప్లాటినా డిపాజిట్‌పై సీనియర్ సిటిజెన్లకు 9.20 శాతం వడ్డీ కింద రూ. 11,093 వడ్డీ వస్తుంది.

# ఆలీ బాబా నలబై దొంగలు సినిమా చూసాం

## అంతకు మించి తగ్గేది లేదు తగ్గక పోతే

## సినిమా చూపిస్తా అని చెక్ పెట్టిన పోలీస్ బాస్ లు

**కర్నూలు..నంద్యాల ఉదయం న్యూస్**



అతను కరుడు గట్టిన నిందితుడు ఒకటి రెండు కాదు ఏకంగా 22 కేసుల్లో ముద్దాయి 2019 నుంచి నంద్యాల, గుంటూరు జిల్లాల్లో యదేచ్ఛగా దారి దోపిడిలు, చోరిలకు పాల్పడుతూ పోలీసులకు చుక్కలు చూపిస్తున్న చెంచు హనుమంతు ను ఎట్టకేలకు నంద్యాల పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు.

జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా వెల్లడించిన వివరాల ప్రకారం. పాణ్యం మండలానికి చెందిన చెంచు హనుమంతు అనే వ్యక్తి 2019 నుండి ఇప్పటి వరకు నంద్యాల, గుంటూర్ జిల్లాల్లో దారిదోపిడీలు, దొంగతనాలకు పాల్పడుతున్నాడు. గత కొన్ని రోజులుగా పోలీసులకు దొరకుండా తప్పించుకొని తిరుగుతున్న హనుమంతును సుగాలిమెట్ట గ్రామ సమీపంలోని జంబులమ్మ గుడివద్ద అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన సమయంలో అతని వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ చెప్పారు.తాగుడు, జల్సాలకు అలావాటు పడిన చెంచు హన్మంతు ఈజీ మనీ కొసం దొంగతనాలు చేయడం మొదలు పెట్టాడు. అదే ప్రాంతానికి చెందిన దాసరి అంకన్న, చెంచు సుంకన్న, హరిచంద్రుడు అనే నలుగురి వ్యక్తులతో కలిసి ఓ ముఠాగా ఏర్పడి దోపిడిలకు పాల్పడినట్లు విచారణలో తేలిందని ఎస్పీ తెలిపారు. ఈ ముఠా పాణ్యం, నంద్యాల చుట్టు పక్కల గ్రామాల్లో దారి దోపిడీలు, దొంగతనాలకు పాల్పడుతూ వచ్చిన సొమ్మును సమానంగా పంచుకొనేవారని, వీరిపై నంద్యాల జిల్లాలో 22 కేసులు ఉన్నట్టు తెలిపారు. 2019 నుంచి పోలీసులకు దొరక్కుండా తప్పించు తిరుగుతున్న ముద్దాయి హనుమంతు ను పట్టుకున్న నంద్యాల జిల్లా పోలీసులను కర్నూల్ డిఐజి కోయల ప్రవీణ్ కుమార్ అభినందించారు.



## వివాహ వేడుకల్లో బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు నియోజకవర్గం కలసపాడు మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పాముకి బాలిరెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమానికి బద్వేల్ తెదేపా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ హాజరై పెళ్లికూతురు అన్న పూర్ణిమ చేతులు మీదుగా తాంబూలాన్ని స్వీకరించి ఆశీర్వదించింది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాధనకారి రంతు కలసపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గోపవరం వెంకటరామిరెడ్డి ఎల్ఐసి నారాయణరెడ్డి వెంకటేశ్వర వైన్స్ యజమాని పాలకొలను రమణారెడ్డి రాజుపాలెం యువ నాయకుడు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉరుములు మెరుపులతో భారీ వర్షం..

**పిడుగుపాటుకు 4 మూగజీవులు మృతి...ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్న బాధితుడు..**

**డుంబ్రిగుడ ఏప్రిల్ 15( ఉదయం న్యూస్):**



మండలంలోని ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది. దీంతో పోతంగి పంచాయితీ పెదపాడు గ్రామంలో భారీ వర్షం వల్ల పిడుగుపాటుకు నాలుగు మూగ జీవులు మృతి చెందాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదపాడు గ్రామానికి చెందిన కొర్ర. రామలింగరావు అనే గిరిజనుడు చెందిన నాలుగు దుక్కి పశువులు పశువు శాలలో కట్టి ఉండగా భారీ వర్షం వల్ల పరిసర ప్రాంతంలో పిడుగు పడటం వల్ల నాలుగు దుక్కి పశువులు అక్కడికక్కడే మృతి చెందాయని బాధితుడు చెప్పారు. దీంతో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నామని పిడుగుపాటు వల్ల నాలుగు దుక్కి పశువులు మరణించడంతో తీవ్రంగా నష్టపోయానని ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి వేడుకున్నారు.

# నిరుద్యోగులకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణలో కొలువుల జాతర మొదలు కానుంది తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ పూర్తికావడంతో సర్కారు ఇక ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టనుంది. ఏప్రిల్‌లోనే ఉద్యోగ ప్రకటనల జారీ ప్రక్రియ షురూ చేయాలని రేవంత్ రెడ్డి సర్కారు భావిస్తోంది.

విభాగాల వారీగా ఉద్యో గాల ఖాళీలను గుర్తించనున్నారు. తెలంగాణలో సుమారు 20,000 పోస్టులకు నియామక ప్రకటనలు వచ్చే ఛాన్స్ ఉంది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం ప్రతి ఏడాది క్యాలెండర్ ప్రకటించాలని సర్కారు నిర్ణయం తీసుకుంది.

ఇప్పటికే 2024-25 ఏడాదికి ఉద్యోగ క్యాలెండర్ జారీ చేయగా, ఎస్సీ వర్గీకర ణకు అనుకూలంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడంతో ఈ ప్రక్రియ ముగిసే వరకు కొత్త నోటిఫికేషన్లు ఇవ్వబోమని చెప్పింది.

ఈ కారణంగానే గత ఏడాది సెప్టెంబరు నుంచి నియామక ప్రకటనలు రాలేదు. ఇక ఈ నెల 14 నుంచి వర్గీకరణ అమల్లోకి రావడంతో ఇప్పుడు సర్కారు మళ్లీ ఉద్యోగాల ఖాళీల గుర్తింపు ప్రక్రియను షురూ చేయనుంది.ఆర్టీసీ, వైద్య విభాగాల్లో 10 వేల వరకు పోస్టులు ఉండే ఛాన్స్ ఉంది. మరోసారి గ్రూప్-1 ప్రకటన జారీ కోసం పోస్టులను అధికారులు గుర్తిస్తున్నారు. గ్రూప్ 4 ఉద్యోగాలు, పోలీసు విభాగంలోనూ భారీగా ఖాళీలు ఉన్నట్లు తెలుస్తోంది.

గ్రూప్? 1,2,3,4 పోస్టులతో పాటు పోలీసు, గురుకుల రిక్రూట్మెంట్? బోర్డుల నుంచి కూడా నోటిఫికేషన్లు రానున్నాయి.ఏ సమయంలో ఏయే పరీక్షలు నిర్వహించాలన్న దానిపై సర్కారు త్వరలోనే క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. ఏప్రిల్‌లోనే ?మహిళా శిశు సంక్షేమ శాఖలో14,236 అంగన్ వాడీ, ఆరోగ్య శాఖలో 4,000కు పైగా పోస్టులకు నోటిఫికేషన్లు ఇవ్వాలని సర్కారు ప్రణాళిక వేసుకుంటోంది.

## దొర గూడలో పిచికరి...

**డుంబ్రిగుడ ఏప్రిల్ 15(ఉదయం న్యూస్):**



మండలంలోని గుంట గన్నెల పంచాయతీ దొర గూడ గ్రామంలో వైద్యాధికారి రాంబాబు ఆధ్వర్యంలో ప్రతి ఇంటి ఇంటికి పిచికరిచేశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్ వైజర్ రామారావు మాట్లాడుతూ దోమల నివారణకు ప్రతి ఇంటింటికి వెళ్లి పీచికరి చేయటం జరిగిందన్నారు. మొదటి రౌండ్ (ఆల్ఫా సైపర్ మిత్రెన్) మందుతో పీచికరిచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రవీంద్ర, ఏఎన్ఎం గీత, సుబ్బలక్ష్మి, ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలలో అప్రమత్తత అవసరం : తాసిల్దార్ పుష్ప కుమారి.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



ఆపదలో చేసే చిన్న సహాయమే పెద్ద ఓదార్పు : ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప. శిరివెళ్ల ఏప్రిల్ 15 : ప్రకృతి వైపరీత్యాలు ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు గ్రామ వార్డు స్థాయి నుండి మండల స్థాయి అధికారులు అప్రమత్తత కలిగి ఉండాలని తాసిల్దార్ పుష్పకుమారి ఆదేశించారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ప్రకృతి వైపరీత్యాల పట్ల అధికారులు ఎలా స్పందించాలన్న అవగాహన కార్యక్రమం ఆర్ఐ సీ రాఘవేంద్ర కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. వరదలు ఆగ్నిప్రమాదాలు తుపానులు పెనుగాలులు విద్యుత్ ప్రమాదాలు పురాతన భవనాలు గృహాలు కూలిపోయే ప్రమాదాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులు విలువైన సూచనలు సలహాలు అందించారు. ఎంపీడీఓ శివ మల్లేశ్వరప్ప మాట్లాడుతూ వరదలు అధికమై పూరి గుడిసెలు కూలిపోయి ఇళ్లల్లోకి నీరు ప్రవేశించి చెరువుగట్టు తెగి అనేక నష్టాలను చెవి చూసినప్పుడు బాధిత ప్రజలను ఆదుకునేందుకు ముందు వరుసలో రెవెన్యూ శాఖ ఉంటుందని గ్రామ రెవెన్యూ శాఖ సిబ్బందితో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఇతర శాఖల అధికారులతో సంయుక్తంగా అప్రమత్తంగా ఉంటూ అధికారులకు తక్షణ సమాచారం అందించి బాధితుల పక్షాన నిలబడి వారికి ప్రభుత్వ సహాయ సహకారాలు పునరావాస సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని ఎంపిడిఒ సూచించారు. ఆపదలో అండగా నిలబడి తగినంత సహాయ సహకారాలు అందిస్తే చిన్నపాటి ఓదార్పే వారికి కొండంత ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుందని అన్నారు.విద్యుత్ శాఖ ఏఈ ఎం నాగరాజు మాట్లాడుతూ పెనుగాలులు బీభత్సం సృష్టించినప్పుడు విద్యుత్ స్తంభాలు నేలకు ఒరగడం జరుగుతుందని అలాగే ఎడతెరిపి లేని వర్షాలు కురిసినప్పుడు విద్యుత్ స్తంభాలకు మరియు చెట్లు వాలి ఉంటాయని తదితర సందర్భాలలో విద్యుత్ శాఖకు సమాచారం అందించి విద్యుత్ ప్రమాదానికి ఎవరు గురికాకుండా ప్రజలను అప్రమత్తం చేసి సహకరించాలని గ్రామస్థాయి అధికారులకు తెలిపారు. ప్రస్తుతం వేసవి సెలవులలో విద్యార్థినీ విద్యార్థులు చెరువుగట్లకు వ్యవసాయ భావుల వద్దకు వెళ్లకుండా గ్రామంలో అవగాహన కల్పిం చాలని తాసిల్దార్ పేర్కొన్నారు.మట్టి మిద్దెలు పురాతన భవనాలలో నివసించే వారిని సురక్షిత నివాసాలకు తరలించాలని గృహ నిర్మాణ శాఖ ఏఈ కె ఎస్ఎన్ భాష పేర్కొన్నారు. తీవ్రమైన ఆస్తి, ప్రాణ నష్టాలు జరుగకుండా. కొన్ని రకాల వైపరీత్యాలను ఎదుర్కొనడానికి ఒక్కరిలో చైతన్యం అవసరం అన్నారు.

పునరావాస పనులు, ప్రథమ చికిత్స, ఆహారం, బట్టలు, మందులు, రక్షణ చర్యలు, ఆశ్రయం, మొదలైన అంశాల గురించి ప్రజలకు తగినంత అవగాహన కల్పించాలని మండల స్థాయి అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి శ్రీనివాసుల శర్మ,గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారుల పై ధాన్యం అరబోసి రోడ్డు ప్రమాదాలుకు కారణం కావద్దు: ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



రహదారుల పై వరి ధాన్యం ఆరబెట్టడం వలన రోడ్లు ఇరుకుగా మారి రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. అధెవిదంగా ధాన్యం పైకి ఏదైనా మోటార్ సైకల్ వెళ్తే స్కిడ్ అయ్యి పడే అవకాశం ఎక్కువ ఉంటుంది అని, దానివలన వాహనదారులు తీవ్రగాయాల పాలవుతారని అన్నారు. రాత్రి సమాయలో ధాన్యాని రోడ్ల పైన పెద్ద ఎత్తున ధాన్యం కుప్పలగా చేసి ఉంచడం మరియు ఆ కుప్పల చుట్టూ పెద్ద బండరాలను ఉంచుతున్నారు. ధాన్యం కుప్పలను మరియు బండరాలను గమనించని వాహనదారులు రోడ్డు ప్రమాదలకు గురి అయ్యి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఇటీవల చాలా జరిగాయని అని అన్నారు. ఈ విదంగా రోడ్డు ప్రమాదలకు కారణమైన వ్యక్తుల పైన కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. రోడ్డు ప్రమాదలకు కారణమైన వ్యక్తుల పైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అని అన్నారు. రైతులు సహకరించి ఎవరి పోలల్లో వారు కల్లలను ఏర్పాటు చేసుకొని ధాన్యాని ఆరబెట్టుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## ప్రగతి మార్గంలో మరో అడుగ కృష్ణాపురం - భగవాన్లపురం బీటీ రోడ్డుకు శంకుస్థాపన.

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఈ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లు నిర్వహించారు.మధిర మండల అభివృద్ధికి నూతన దిశగా అడుగులు పడుతున్నాయి. కృష్ణాపురం గ్రామం నుంచి భగవాన్లపురం వరకు రూ. 3 కోట్ల నిధులతో నిర్మించబోయే (బీటీ) రహదారికి ఈ రోజు ఘనంగా శంకుస్థాపన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ“ప్రతి గ్రామానికి మంచి రహదారి, మెరుగైన కనెక్టివిటీ ా ఇవే సమగ్ర అభివృద్ధికి పునాది. కృష్ణాపురం-భగవాన్లపురం రహదారి పూర్తయితే, ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగవుతుంది.”అధికారులతో కలిసి గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమై, అభినందనలు తెలిపారు.బీటీ రోడ్ నిర్మాణం తక్కువ సమయంలో, అధిక నాణ్యతతో పూర్తిచేయాలని సంబంధిత అధికారులును ఆదేశించారు.మధిర అభివృద్ధి మార్గంలో ఇది మరొక మైలురాయి.



## ప్రజా సమస్యలను మున్సిపల్ కమిషనర్ కు విన్నవించిన అఖిలపక్ష ఐక్యవేదిక .

**ఉదయం న్యూస్ వనపర్తి**

వనపర్తి లో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ మానిటరింగ్ కమిటీ పని చేయకపోవడంతో ఎక్కడికక్కడ డబ్బులు వసూలు చేస్తూ కొత్తగా డబ్బాలు వేసి రోడ్లన్నీ ఆక్రమించి పాదాచారులకు, వాహనాలకు ఇబ్బంది కలిగిస్తున్నారని, అలాగే పలు దుకాణాల ముందు డబ్బులు వసూలు చేసుకుంటూ చిన్న చిన్న డబ్బాలు వేస్తున్నారని, అలాంటి దుకాణాల పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, అలాగే కాలనీలలో రోడ్డును మొత్తాన్ని ఆక్రమిస్తూ కట్టడాలు కట్టడాన్ని నిరసిస్తున్నామని, మున్సిపాలిటీలలో కింది అధికారులు పలు అక్రమాలకు పాల్పడుతున్నారని వాటిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాలలో పలు అక్రమాలు జరుగుతున్నాయని వాటిపై విచారణ చేయాలని పలుసార్లు కలెక్టర్కు విన్నవించుకున్నామని దానిలో భాగంగానే ఈరోజు కమీషనర్ కు పలు సాక్షాలతో విడివిడిగా నాలుగు వినతిపత్రాలు ఇచ్చామని త్వరలో పై అధికారులకు అన్ని సాక్షాదారాలతో ఫైల్ అందజేస్తామని ఇందుకు కారణం అయిన ఉద్యోగులను తొలగించాలని కలెక్టర్ కి ,పై అధికారులకు సిఫార్సు చేస్తామని సతీష్ యాదవ్ తెలిపారు.

## బద్వేలు ఆర్టీసీ బస్టాండ్ లో అగ్ని ప్రమాదాలపై అవగాహన

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



అగ్నిమాపక వారోత్సవాలు 2025 సందర్భంగా రెండవ రోజు భాగంగా అగ్నిమాపక ఆఫీసర్ చంద్రుడు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం బద్వేల్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని ఫైర్ సిబ్బంది ద్వారా పలు రకాల విన్యాసాలతో అవగాహన కల్పించారు అనంతరం బస్టాండ్ ప్రాంతంలోని కంట్రోలర్ ప్రసాద్ గారు, ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులకు అగ్ని ప్రమాదాల వారోత్సవాల పత్రికలను అందజేశారు,వారికి అగ్ని ప్రమాదాల గురించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వివరించి, అగ్నిమాపక విన్యాసాలు చేసి వారోత్సవాల కరపత్రాలను పంచి, అగ్నిమాపక పరికరాల ప్రాముఖ్యతను తెలిపి, అదే విధంగా వేసవి కాలంలో అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వివరించడమైంది. ఈ కార్యమంలో ప్రయాణికులు, పాత్రికేయులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొనడం జరిగినది.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం





## వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేసి రాజ్యాంగాన్ని రక్షించాలి: జాయింట్ యాక్షన్ కమిటీ, రాజకీయ పార్టీలు

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

భారత రాజ్యాంగాన్ని కాపాడాలని,వొక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఆళ్లగడ్డలో జరిగే స్కూటర్ ర్యాలీని జయప్రదం చేయండి.

దేశవ్యాప్త ప్రచార ఆందోళనలో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణంలో స్కూటర్ ర్యాలీని నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమం సిపిఐ పార్టీ ఆళ్లగడ్డ కార్యదర్శి కే భాస్కర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

జేఏసీ కన్వీనర్ బీరువాల హుస్సేన్ భాష, ఆళ్లగడ్డ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బరుగడ్ల హుస్సేన్ భాష, రజక సంఘం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు రమణ ఏఐఎస్ఎఫ్ నేషనల్ మాజీ ప్రెసిడెంట్ పి మురళీధర్లు పాల్గొన్నారు

ఈ ర్యాలీని ఉద్దేశించి పై నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్త ప్రచార ఆందోళనలో భాగంగా మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మొదలైన ప్రచార ఆందోళన నేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్కూటర్ ర్యాలీతో నిర్వహించడం జరిగింది ముందుగా అంబేద్కర్ జయంతిన మహాత్మ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి నివాళులర్పించి, ఆయన రచించినటువంటి భారత రాజ్యాంగాన్ని ప్రస్తుత పాలక ప్రభుత్వమైనా బిజెపి అపహాస్యం పాలు చేస్తున్నదని అన్నారు. దేనికి ఉదాహరణ సాక్షాత్తు పార్లమెంటులోనే కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలే కారణం అంతేకాకుండా రాజ్యాంగంలోని 29 30 ఆర్టికల్స్ విరుద్ధంగా వొక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకొచ్చా రు ఈ చట్టం వల్ల వస్ బోర్డు ఆస్తులు మసీదులు దర్గాలు భూములు అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం ఉందని ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని అంతేకాకుండా బిజెపి మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ కార్పొరేట్ శక్తులైనటువంటి ఆదాని అంబానీలకు ప్రభుత్వ ఆస్తుల్ని అప్పనంగా అప్పగిస్తూ ఆ భారాన్ని సామాన్య మధ్యతరగతి ప్రజల పైన మోపుతున్నారు. కార్మికులు రైతులకు వ్యతిరేకంగానల్ల చట్టాలను తీసుకువస్తున్నాయి. విద్య వైద్యాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి కావున బిజెపి ఆలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను మానుకొని, బిజెపి ప్రభుత్వం తెచ్చినటువంటి నల్ల చట్టాలను రద్దుచేసి ప్రజలకు కార్మికులకు రైతులకు కార్మికులకు ఉపయోగపడే విధంగా పాలన అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మెకానిక్ నూర్ భాషా, లక్ష్మీపతి పాషావలి అబ్దుల్ ఖాదర్, గోల్డ్ హసన్ భాష, నర్సింలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ శిల్పారామంలో జరిగిన భూ భారతి చట్టం ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పీచ్ పాయింట్స్‌లి

ఉదయం న్యూస్ వనపర్తి.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలో భూ భారతి 2025 చట్టాన్ని ప్రారంభించిన ఈరోజు చాలా చారిత్రాత్మకం

సామాన్యుడికి సైతం అర్థమయ్యే విధంగా ఎలాంటి మతలబు, ఇబ్బంది లేకుండా తయారు చేసినది భూ భారత్ 2025 చట్టం అని ప్రకటించడానికి నాకు చాలా గర్వంగా, సంతోషంగా ఉంది

భూమికి మనిషికి విడదీయరాని సంబంధం ఉంది. అనేక పోరాటాల ద్వారా భూమిపై సాధించుకున్న హక్కులను, ఆ హక్కులు కాలరాయకుండ ప్రజలకు అందించాల్సిన బాధ్యత పాలకులపైన ఉంది దురదృష్టం ఏమిటంటే...ఆత్మగౌరవం కోసం పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో భూమితో పెన వేసుకున్నటువంటి ప్రజల జీవితాలను అల్లకల్లోలం చేస్తూ గత పాలకులు తీసుకువచ్చినదే ధరణి చట్టం

గత పది సంవత్సరాలు శాసనసభలో ఎమ్మెల్యేగా ఉన్న నేను ధరణిపై చర్చ వచ్చిన ప్రతి సందర్భంగా చెప్పాను. ధరణి అనేది రైతుల పాలిట శాపంగా మారింది కొంత మంది పెత్తందారుల కాళ్ల వద్ద రైతుల హక్కులను తాకట్టు పెట్టే విధంగా ఉందని ఎంత మొత్తుకున్నా గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేసిన 24 లక్షల ఎకరాలకు సంబంధించిన హక్కులను గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి కాలరాసింది. 2023 మార్చి 16న ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నేను చేసిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో అనేక మంది రైతులు నా వద్దకు వచ్చి టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి తీసుకొచ్చి మా భూములపై మాకు హక్కులను లేకుండా చేసిందని, మా వద్ద పాత పాస్ పుస్తకాలు ఉన్న కొత్తవి ఇవ్వడం లేదని చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. పాదయాత్ర సందర్భంగా ఆరోజునే రైతులకు హామీ ఇచ్చాను. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తామని రైతులకు భరోసా ఇవ్వడం జరిగిందిఈనాటి ముఖ్యమంత్రి ఆనాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కూడా రాష్ట్రంలో అనేక బహిరంగ సభలు నిర్వహించి కేంద్ర నాయకత్వాన్ని తీసుకువచ్చి ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తామని,



ప్రజలకు మేలు చేసే చట్టాన్ని తీసుకొస్తామని ప్రకటించిన విషయాన్ని సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పాం. రైతులకు చెప్పినట్టుగానే అధికారంలోకి రాగానే ధరణిని మార్చడానికి అనేక రకమైన చర్చలు పెట్టి, రైతులందరికీ మేలు చేసేటువంటి భూ భారతి చట్టాన్ని తీసుకురావడానికి బిల్లును అసెంబ్లీలో పెట్టి రైతులకు హక్కులు కల్పిస్తూ ఈ చట్టాన్ని ఈరోజు తెలంగాణ రైతులకు అంకితం చేస్తున్నాం భూమి అంటే ఆత్మగౌరవం, నమ్మకం భవిష్యత్తులో ఏ ఇబ్బంది వచ్చినా, ఎటువంటి కష్టం వచ్చినా కాపాడుతుందనే నమ్మకంతో రైతులను ముందుకు నడిపిస్తుంది

గత ప్రభుత్వం ధరణిని తీసుకొచ్చిన తర్వాత హైదరాబాద్ శివారులో భూమిపై హక్కులు కోల్పోయిన ఓ రైతు విసిగివేసారి తహసిల్దారుపై పెట్రోల్ పోసి, తనపై కూడా పెట్రోల్ పోసుకొని ప్రాణాలు తీసుకునే విధంగా దుర్మార్గమైన ధరణిని తెచ్చారు. ఆరోజు సీఎల్పీ లీడర్ గా చాలా స్పష్టంగా చెప్పాను. ఆ రైతు ఎమ్మార్వో పై పెట్రోల్ పోయలేదు. ఆనాటి ప్రభుత్వం మీద దాడి చేశాడని చెప్పినప్పటికీ ఆనాడు ఉన్న దుర్మార్గమైన పాలకులు పట్టించుకోలేదు. ఇవన్నీ అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రైతులకు హక్కులను కల్పిస్తూ మేలు చేయాలని తీసుకొచ్చిందే భూ భారతి చట్టం. కలెక్టర్ల నుంచి కింది స్థాయి రెవెన్యూ అధికారుల వరకు ప్రజలకు ఈ చట్టం పట్ల విస్తృత అవగాహన కల్పించడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి ప్రజా ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ చట్టం మా కోసమే అన్న నమ్మకాన్ని ప్రజల్లో అధికారులు కల్పించాలి గత పాలకులు 10 సంవత్సరాలు అసైన్డ్ కమిటీల సమావేశం పెట్టలేదు. ఒక గజాన్ని కూడా పంచలేదు భూ భారతి చట్టం ద్వారా అసైన్డ్ కమిటీలను పునరుద్ధరణ చేసి అసైన్ భూముల్లో సాగు చేసుకుంటున్న అర్హత కలిగిన పేదవారికి ప్రజా ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేస్తుంది దేశంలో స్వాతంత్రం కోసం పోరాటాలు జరుగగా తెలంగాణలో భూమికోసం పోరాటాలు జరిగాయి. దున్నేవాడికే భూమి కావాలని పోరాటం జరిగింది. ఆ పోరాట ఫలితంగా వచ్చింది టెనెన్సీ చట్టం. ఉమ్మడి రాష్ట్రంలోనీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి బూరుగుల రామకృష్ణారావు ప్రభుత్వం టెన్ఏన్సీ చట్టం తీసుకొచ్చి దున్నే వాడికి భూమి కావాలని పోరాడిన రైతులకు పట్టాలు ఇచ్చి ఆనాటి పోరాటాలకు హక్కులు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది

## పేదల ఇంటి స్థలాల్లో డాన్ ఆకృత్యాలు

బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో డాన్ ఆకృత్యాలు ఇటీవల మరింత పెరిగిపోయాయి నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలు

నకిలీ వాస్తవ సర్టిఫికెట్లు తయారు చేయించి అసలు హక్కుదారుల పై జులూమ్ చేస్తున్నారు అధికార పార్టీ అండతో డాన్ ఇటీవల మరింత రెచ్చిపోతున్నారు బద్వేల్ మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఆ డాన్ ఎవరు అనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. బద్వేలు పట్టణంలోని పలు సర్వే నెంబర్లలో ఈ డాన్‌నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలు



నకిలీ అనుబంధ పత్రాలు నకిలీ వాస్తవ పత్రాలతో హల్చల్

మృతి చెందిన తహసిల్దార్ పేరుతో నకిలీ వాస్తవ సర్టిఫికెట్ అలాగే అనుబంధ పత్రం

ఇది ఎలా సాధ్యం ఇలాంటివి ఇంకా ఎన్నో పుట్టించిన డాన్

బద్వేలు మున్సిపాలిటీ పలు సర్వే నెంబర్లలో భారీ నకిలీ అనుబంధ పత్రాలు ఇంటి స్థలాలు పట్టాలు నకిలీ వాస్తవ పత్రాలు

అనేక ఇబ్బందులు పడుతున్న హక్కుదారులు

నకిలీ వాస్తవ పత్రాలు తయారు చేయించి హక్కుదారులపై ప్రతాపం చూపుతున్నారు ఈ విషయం సంబంధిత అధికారులకు బాగా తెలుసు ముఖ్యంగా బద్వేల్ పట్టణం నోబుల్ స్కూల్ సమీపంలో నకిలీ అనుబంధ పత్రం నకిలీ అనుబంధ పత్రాలు పుట్టించారు ఈ ప్రాంతంలో మూడు సెంట్లు 30 లక్షల రూపాయలు పైగా విలువ చేస్తుంది విలువైన ఇంటి స్థలాలపై నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలు నకిలీ వాస్తవ పత్రాలు తయారు చేస్తున్నారు ఇదంతా డాన్ ఘనత అని చెప్పాలి ముఖ్యంగా కొన్ని సంవత్సరాల క్రితం చనిపోయిన బద్వేలు మండల తాసిల్దార్ పేరుతో వీటిని పుట్టించడం విశేషం. చనిపోయిన తాసిల్దార్ పేరుతో నకిలీ అనుబంధాలు తయారు చేశారు బద్వేలు మండల తాసిల్దార్ కొన్ని సంవత్సరాల క్రితమే చనిపోయారు ఆ తాసిల్దార్ సంతకంతో నకిలీ అనుబంధ పత్రము వాస్తవ సర్టిఫికెట్ పుట్టుకు రావడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది

ఇలాంటి నకిలీ అనుబంధ పత్రాలు నకిలీ వాస్తవ సర్టిఫికెట్లు ఎన్నో ఉన్నాయి ఇందుకు ప్రధాన కారణం డాన్ అని తెలుస్తుంది సంబంధిత అధికారులు నిజాయితీగా ఆ డాన్ పై చర్యలు తీసుకొని హక్కుదారులకు న్యాయం చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు

## కాంగ్రెస్ పార్టీకి రక్షణ కవచం బి.జె.పి

ఉదయం న్యూస్ వనపర్తి.

కాంగ్రెస్ పార్టీనీ నిందిస్తే....బి.జె.పీకి నొప్పి పుడుతుంది. బి.జె.పి,కాంగ్రెస్ పార్టీల చీకటి స్నేహం. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిన రేవంత్ రెడ్డి తెలంగాణ ముద్దుబిడ్డానా?

తెలంగాణ ప్రజలకు అండదండ గులాబీ జెండా. గోపాల్ పేట మండల రజతోత్సవ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి . ఏప్రిల్ 27న వరంగల్ నందు జరగబోవు రజతోత్సవ సన్నాహక సమావేశం ఈరోజు గోపాల్ పేట మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షులు బి.బాలరాజు అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రనికి అండ కె.సి.ఆర్ గులాబీ జెండా అని బి.జె.పి,కాంగ్రెస్ పార్టీలు చీకటి స్నేహం చేస్తూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్నాయని అన్నారు. అందుకే




తెలంగాణ అస్థిత్వం కాపాడేది కె.సి.ఆర్ అని అన్నారు. పాలమూరు ముద్దుబిడ్డను అని చెప్పుకొనే రేవంత్ రెడ్డి కేవలం 600కోట్లు ఖర్చు పెడితే 12లక్షల ఎకరాలకు సాగు నీళ్ళు ఇవ్వవచ్చని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్ ఏర్పాటులో నిబంధనలు పాటించకుండా కాంగ్రెస్ ఆర్భాటం చేస్తున్నారు. మండలంలో మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలంటే ప్రాథమిక నోటిఫికేషన్ ఇస్తారు దాని తరవాత తుది నోటిఫికేషన్ తర్వాత గెజిట్ వస్తుంది ఈ నిబంధనలు పాటించకుండా ప్రజలను మభ్యపె ట్టడానికి శంకుస్థాన చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాలలో విఫలమైందని కరెంట్ కోతలు,సాగు నీళ్ళు లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులకు రుణమాఫీ లేదని,రైతు భరోసా లేదని,రైతు బీమా లేదని,యువకులకు 2లక్షల ఉద్యోగాలు లేవని,మహిళలకు 2500లేవని,తులం బంగారం లేదని,రైతు కూలీలకు 12000 లేవని, రియల్ ఎస్టేట్ కుదేలు అయిందని భూముల ధరలు సగానికి పడిపోయాయని జీవనాధారం కోల్పోయి రియల్టర్స్,మధ్యవర్తులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అన్ని రంగాలలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు కె.సి.ఆర్ రజతోత్సవ సభకు సంకల్పించారని లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచారు. ప్రతి గ్రామములో సమావేశాలు ఏర్పాటు చేసుకొని గులాబీ జెండా ఆవిష్కరణ చేసి బయలుదేరాలని సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్,బి.బాలరాజు, మాజీ ఎం.పి.పి సంధ్య తిరుపతయ్య,చంద్రశేఖర్,శేఖర్,తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మతీన్,సయ్యద్. జెమీల్,సునీల్ వాల్మీకి, రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లేడీ అఘోరి పెళ్లి:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

లేడీ అఘోరి అలియాస్ శ్రీనివాస్ పెళ్లి చేసుకున్న వీడియో సోషల్ మీడియా లో ఇప్పుడు వైరల్ గా మారింది. ఆంధ్రప్రదేశ్ కు చెందిన వర్షిని అనే యువతని లేడీ అఘోరి పెళ్లి చేసుకుంది,



దీంతో తెలుగు రాష్ట్రాల్లో లేడీ అఘోరీ అలియాస్ శ్రీనివాస్ అంశం హాట్ టాపిక్‌గా మారింది..ఇప్పటికే పలు వివాదాలకు మూల కారణమైన అఘోరీ మరో సంచలనానికి తెర లేపింది. ఈ క్రమంలోనే ఏపీకి చెందిన వర్షిణి అనే యువతిని గుట్టుచప్పుడు కాకుండా పెళ్లి చేసుకుంది.

ప్రస్తుతం అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఓ చిన్న ఆలయంలో అఘోరీ, వర్షిణీ మెడలో తాళికట్టగా..ఇద్దరూ ఒకరికొకరు దండలు మార్చుకున్నారు. అనంతరం తలంబ్రాలు పోసుకోవడంతో పాటు ఏడడుగులు కూడా కలిసి నడిచిన దృశ్యాలు ఆ వీడియోలో దర్శనమిచ్చాయి.

అక్కడే ఉన్న పలువురు భక్తులు ఉత్సహంగా భక్తి పాటలు పాడుతూ వారిని ఆశీర్వదించారు.కాగా నందిగామలో వివస్త్రగా ఉన్న సమయంలో వర్షిణీ ముందుకొచ్చిన అఘోరీకి సాయం చేసింది. అనంతరం వారి మధ్య పరిచయ కాస్త ప్రేమగా మారింది.

ఈ క్రమంలోనే అఘోరీ, వర్షిణీని గుజరాత్‌లోని సౌరాష్ట్రకు తీసుకెళ్లింది. అయితే, తమ కుమార్తెకు లేనిపోని మాయమాటలు చెప్పి అఘోరీనే ఎత్తుకెళ్లాడంటూ వర్షిణీ కుటుంబ సభ్యులు రెండు రాష్ట్రాల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆ తర్వాత కుటుంబ సభ్యులే స్వయంగా గుజరాత్‌కు వెళ్లి వర్షిణీకి నచ్చజెప్పి ఇంటికి తీసుకువచ్చారు. కొన్నాళ్లు బాగానే ఉన్న వర్షిణీ మళ్లీ ఇంట్లో నుంచి చెప్పాపెట్ట కుండా వెళ్లిపోయింది రెండు రోజుల క్రితం అఘోరీ తో మళ్లీ పెళ్లితో దర్శనమి చ్చింది.

## మామిడి రైతులను ఆదుకోవాలి

రాయచోటి, ఏప్రిల్ 15: (ఉదయం ప్రతినిధి)

అకాల వర్షాలతో,ఈదురు గాలులతో రాయచోటి నియోజక వర్గ వ్యాప్తంగా మామిడి, ఇతర పంటలు దెబ్బతిన్న ప్రతి రైతునూ ఆదుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం వీచిన ఈదురు గాలులు,వండగండ్ల వర్షం ధాటికి రాయచోటి నియోజక వర్గ వ్యాప్తంగా పలు చోట్ల మామిడి పంట దెబ్బతినిందని, ముఖ్యంగా రామాపురం మండలం రాచపల్లె గ్రామంలో సుమారు 600 ఏకరాలలోనూ, లక్కిరెడ్డిపల్లె మండలం కుర్నూతల, మరియు పందిల్లపల్లె గ్రామాలలో సుమారు 500 ఎకరాలలో మామిడి పంట నేల రాలిందన్నారు. పంట చేతికొచ్చే సమయంలో మామిడి పంట నేల రాలడంతో పాటు చెట్లు కూడా దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లడం దురదృష్టకరం,బాధాకరమన్నారు. కొన్నిచోట్ల ఇళ్లు దెబ్బతిని కూలాయన్నారు. వాటికి నష్ట పరిహారం చెల్లించాలని ఆయన కోరారు. మామిడి పంట ప్రారంభ దశలో మంచు ప్రభావంతో సక్రమంగా పూత రాక,అంతో ఇంతో పూత వచ్చి పిందె వచ్చినా ఎక్కువ ఎండల వల్ల పిందెలురాలిపోయాయని, మందులు కొట్టి



అరకొరగా పిందెలు నిలబెట్టుకుని అంతో ఇంతో దిగుబడి వస్తున్న తరుణంలో అకాల వర్షంతో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. మామిడి పంటకు ప్రభుత్వం వాతావరణ ఆధారిత బీమాపథకం ద్వారా ఎకరాకు ప్రీమియం రూ 2250 చొప్పున కట్టించుకుందని, మామిడిరైతులపై మానవతా దృక్పథంతో మామిడి పంటకు బీమా చెయ్యని వారికి కూడా పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వానికి ఆయన విన్నవించారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది మామిడిలో పూత ఆలస్యంగా వచ్చిందని ఫిబ్రవరి మాసం వరకు ఉన్న పూత మామిడి రైతుల ఆశలు రేకెత్తిందని అయితే అనుకున్న స్థాయిలో పూత నిలబడక మామిడి పిందెలు కాయలేకపోయాయని వివరించారు కేవలం 25 శాతం మాత్రమే మామిడి దిగుబడి వచ్చిందని చెట్టుకు ఒకటి రెండు కాయలు ఉండే సమయంలో ఈ ఈదురుగాలుల రూపంలో ప్రకృతి ప్రతాపం చూపడంతో తీవ్రంగా మామిడి రైతులు నష్టపోయారని

ఆవేదన వ్యక్తం

చేశారు ఖరీఫ్, రబీ సీజన్ లలో పంటలు రాక తీవ్ర ఇబ్బందులలో ఉన్న రైతన్నలకు ఈ అకాల వర్షాలు,ఈదురు గాలులతో మరిన్ని కష్టాలు తోడయ్యాయన్నారు. ఉద్యానవన శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి మామిడి, ఇతర పంటలు దెబ్బతిన్న వివరాలను సేకరించి త్వరితగతిన ప్రభుత్వానికి నివేధించాలని కోరారు. రాయచోటి ప్రాంతంలో అకాల వర్షాలు,ఈదురు గాలుల వల్ల, దెబ్బతిన్న మామిడి,ఇతర పంటల వివరాలను రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, రైతులను ఆదుకోవాలని కోరినట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

మాట్లాడుతున్న వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

# మారుతీ సుజుకీ బంపర్ ఆఫర్.. ఈ కారుపై రూ.1.50 లక్షల డిస్కౌంట్..

మీరు కొత్త కారు కొనుగోలు చేయాలని భావిస్తున్నారా? మీకో మంచి డీల్ అందుబాటులో ఉంది. మారుతీ సుజుకీ బంపర్ ఆఫర్ తీసుకొచ్చింది. ఈ కారుపై ఏకంగా రూ.1.50 లక్షల వరకు డిస్కౌంట్ కల్పిస్తోంది. అయితే ఈ ఆఫర్ ఈ నెలాఖరు వరకే అందుబాటులో ఉంటుంది. ఆఫర్ వివరాలు తెలుసుకుందాం. మన దేశంలో మారుతీ సుజుకీ కార్లకు మంచి డిమాండ్ ఉంటుంది. వివిధ మోడళ్లను మార్కెట్లోకి తీసుకొచ్చింది. అలాగే భారీ అంచనాలతో 2023 లో భారత్‌లో మారుతీ సుజుకీ జిమ్నీ ఎస్‌యూవీని లాంచ్ చేసింది కంపెనీ. మహీంద్రా కంపెనీ వంటి ప్రముఖ ఎస్‌యూవీలకు గట్టి పోటీ ఇచ్చేందుకు ఈ కారును తీసుకొచ్చింది. అయితే ఆశించినంత స్పందన రాలేదు. దీంతో కస్టమర్లను తమవైపునకు తిప్పుకుని భారత్‌లో విక్రయాలు పెంచుకునేందుకు భారీ డిస్కౌంట్ ఆఫర్లు ప్రకటించింది. ఏకంగా రూ. 1.50 లక్షల వరకు డిస్కౌంట్ కల్పిస్తోంది. మారుతీ సుజుకీ జిమ్నీ ఎస్‌యూవీ ఐదు డోర్లతో అందుబాటులో ఉంది. ప్రస్తుతం మారుతీ సుజుకీ నెక్సా ప్రీమియం రిటైల్ నెట్ వర్క్ ద్వారా ఈ జిమ్నీ ఎస్‌యూవీ సేల్స్ నిర్వహిస్తోంది కంపెనీ. ఇన్వెంటరీని క్లియర్ చేసే ప్రయత్నంలో భాగంగా 2023లో తీసుకొచ్చిన మోడళ్లను 2024 మోడళ్ల కంటే ఎక్కువ డిస్కౌంట్లు అందిస్తోంది. జిమ్నీ 2024 మోడల్ పై రూ. 50 వేల క్యాష్ డిస్కౌంట్ ఇస్తోంది. అలాగే మరో రూ. 3 వేలు కార్పొరేట్ డిస్కౌంట్ పొందవచ్చు. అలాగే 2023 లో తయారైన జిమ్నీ మోడళ్లపై గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు డిస్కౌంట్ పొందవచ్చు. అయితే, వేరియంట్, ప్రాంతం, స్టాక్ లభ్యతను బట్టి ఈ ఆఫర్లలో తేడాలు ఉంటాయని గుర్తుంచుకోవాలి. జెటా, ఆల్ఫా అనే రెండు వేరియంట్లలో లభించే మారుతీ సుజుకీ జిమ్నీ ఎస్‌యూవీ ధర రూ. 12. 74 (ఎక్స్ షోరూమ్ ధర) నుంచి మొదలవుతోంది. రూ. 14. 79 లక్షల వరకు ఉంది. ఇండియాలో ఉత్పత్తి అవుతోన్న ఈ కారు దక్షిణాఫ్రికా, ఇండోనేషియా వంటి దేశాలకు ఎగుమతి చేస్తోంది. మారుతీ సుజుకీ జిమ్నీ 1. 5 లీటర్ నేచురల్ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ తో వస్తోంది. ఇందులో 5 స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్ ఉంటుంది. 4 స్పీడ్ టార్క్ కన్వర్టర్ యూనిట్ ట్రాన్స్ మిషన్ తో లభిస్తోది. ఇంజిన్ గరిష్ఠంగా 103 బీహెచ్‌పీ పవర్, 134 ఎన్ఎమ్ గరిష్ఠ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. లైఫ్ స్టైల్ ఎస్ యూవీ సెగ్మెంట్ లో మహీంద్రా థార్ వంటి వాటితో ఈ మారుతి సుజుకీ జిమ్నీ ఎస్ యూవీ పోటీ పడుతోంది. మహీంద్రా థార్ ప్రస్తుతం 3 డోర్ వేరియంట్ లో అందుబాటులో ఉంది. ఐదు-డోర్ల వేరియంట్ త్వరలో మార్కెట్లోకి రానుంది. జిమ్నీని విడుదల చేసినప్పటి నుంచి మారుతి సుజుకీ ఈ ఎస్‌యూవీ ధరల వ్యూహంపై విమర్శలను ఎదుర్కొంది. రిటైల్ సేల్స్ ను పెంచుకునే ప్రయత్నంలో మారుతి సుజుకీ జిమ్నీ మోడల్ లో థండర్ ఎడిషన్ ను కూడా విడుదల చేసింది.



# గోవాలో అదిరిపోయే ఫెసిలిటీలతో..!



వర్క్ ఫ్రమ్ హోమ్ తెలుసు.. వర్క్ ఫ్రమ్ ఆఫీస్ తెలుసు.. మరి వర్కేషన్ గురించి మీకు తెలుసా? వర్క్ ప్లస్ వెకేషన్. అంటే వెకేషన్‌కు వెళ్లి అక్కడే ఎంజాయ్ చేస్తూ వర్క్ చేయడం అన్నమాట. కరోనా పుణ్యమా అని ఈ కాన్సెప్ట్‌కు డిమాండ్ ఎక్కువైంది. టూరిజం సంస్థలు ఇప్పుడు ఉద్యోగులు, ట్రావెలర్స్‌కు అన్ని వసతులు కల్పిస్తూ వర్కేషన్ ప్లాన్ చేస్తున్నాయి. ఇప్పుడు గోవా కూడా బెస్ట్ వర్కేషన్ స్పాట్‌గా మారనుంది. కొవిడ్ సమయంలో ఎక్కువ కేసులు పెరగడం.. ఆంక్షలు ఎక్కువ ఉన్న నేపథ్యంలో వర్క్ ఫ్రమ్ హోమ్‌కు డిమాండ్ పెరిగిన సంగతి తెలిసిందే. అయితే అదే సమయంలో చాలా మంది ఉద్యోగులు.. కొత్తగా వర్కేషన్ కాన్సెప్ట్‌కు తెరతీశారు. దూరంగా వెకేషన్‌కు వెళ్లి వర్క్ చేయడాన్ని వర్కేషన్ అని పిలుస్తున్నారు. వర్క్ అండ్ వెకేషన్.. రెండూ కలిపి వర్కేషన్ అన్నమాట. ఇక ఉద్యోగుల్లో ఒత్తిడి తగ్గించి.. ఉత్సాహాన్ని మరింత పెంచే ఈ కాన్సెప్ట్‌కు కొంత కాలంగా డిమాండ్ పెరిగిందని చెప్పొచ్చు. దీంతో మరింత పాపులర్ కాగా.. వర్కేషన్స్ కోసం పలు టూరిజం సంస్థలు కావాల్సినటువంటి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాయి. మంచి ఆఫర్లు కూడా ప్రకటిస్తున్నాయి. వర్కేషన్ అంటే ఎక్కడో దూరంగా ఉన్నటువంటి మంచి మంచి ప్రాంతాల్లో ప్రకృతిని ఆస్వాదిస్తూ పని చేయొచ్చు.

హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, కేరళ, గోవాల్లోని బెస్ట్ స్పాట్స్‌కు వెళ్లి కూడా చేయొచ్చు. ఇక ఇప్పుడు వర్కేషన్ కాన్సెప్ట్‌కు మరింత ప్రచారం కల్పించే దిశగా గోవా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

గోవాకు వచ్చే సందర్శకుల కోసం వారు పని చేసుకునే విధంగా కో- వర్కింగ్ స్పేస్‌లు ఏర్పాటు చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు అక్కడి పర్యటక శాఖ ప్రకటించింది. ఇందుకోసం మోర్జిమ్, ఆశ్విమ్ బీచ్‌ల్లోనూ వసతులు కల్పించనున్నట్లు తెలిపింది. ఇలా వర్కేషన్‌కు ప్రోత్సహిస్తే దానికి అనుగుణంగానే రాష్ట్ర పర్యటకానికి కూడా ఊతమందించినట్లు అవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు టూరిజం కార్యదర్శి సంజీవ్ అహుజా. ముఖ్యంగా విదేశాల నుంచి టూరిస్టులు ఎక్కువగా వచ్చి ఇక్కడ వర్కేషన్ చేస్తారని అనుకుంటున్నట్లు వివరించారు. ముఖ్యంగా ఇలా గోవా బీచ్‌లకు వచ్చి వాటిని ఎంజాయ్ చేస్తూ.. పని చేసుకునేందుకు వీలుగా కొత్తగా నోమడ్ వీసాల్ని (సంచార వీసా) జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు అహుజా చెప్పారు. ఆయా బీచ్‌ల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని.. ఇప్పటికే ఆ పనులు వేగవంతం చేసినట్లు స్పష్టం చేశారు. వర్కేషన్ కోసం వచ్చేవారి కోసం నోమడ్ వీసాల్ని అందించే దిశగా కృషి చేయాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్ర హోం శాఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖ రాసినట్లు చెప్పారు. వర్కేషన్ కోసం ఇప్పటికే పెద్దవాళ్ల వర్క్ ఫ్రం హోం సహా వారి పిల్లల ఆన్‌లైన్ క్లాసులకు ఇబ్బందుల్లేకుండా.. హై స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ, గ్యాడ్జెట్స్, పవర్ ఇలా అన్ని రకాల వసతులు కల్పిస్తున్నాయి కొన్ని టూరిజం కంపెనీలు. మెడికల్, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు, ఫ్రెష్ అండ్ హెల్దీ ఫుడ్ వంటివి వర్కేషన్‌లో ఉంటాయి. గోవా సహా ఉత్తరాఖండ్‌లోని ముస్సోరి, డెహ్రాడూన్, నైనిటాల్ వంటి ప్రాంతాలు.. హిమాచల్ ప్రదేశ్‌లోని బిర్.. మేఘాలయ షిల్లాంగ్.. కేరళలోని వర్కాలా బీచ్ వంటివన్నీ వర్కేషన్ కోసం ఫేవరేట్ స్పాట్లుగా ఉన్నాయి.

**వర్కేషన్ కోసం వచ్చేవారి కోసం నోమడ్ వీసాల్ని అందించే దిశగా కృషి చేయాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్ర హెూం శాఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖ రాసినట్లు చెప్పారు. వర్కేషన్ కోసం ఇప్పటికే పెద్దవాళ్ల వర్క్ ఫ్రం హెూం సహా వారి పిల్లల ఆన్‌లైన్ క్లాసులకు ఇబ్బందుల్లేకుండా.. హై స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ, గ్యాడ్జెట్స్, పవర్ ఇలా అన్ని రకాల వసతులు కల్పిస్తున్నాయి కొన్ని టూరిజం కంపెనీలు.**

# రైల్వే నుంచి రూ.957 కోట్ల ఆర్డర్.. ఏడాదిలో లక్షకు రూ.4 లక్షలు!



రైల్వే శాఖ నుంచి రూ.957 కోట్ల కొత్త ఆర్డర్ అందుకున్నట్లు వెల్లడించిన క్రమంలో ఈ కంపెనీ స్టాక్ అదరగొట్టింది. ఒక్కరోజే దాదాపు 10 శాతం మేర పెరిగి సరికొత్త గరిష్ఠాన్ని తాకింది. అలాగే ఏడాదిలోనే లక్షను రూ.4 లక్షలు చేసింది. ఈ మల్టీబ్యాగర్ స్టాక్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. షేర్లు గురువారం నాటి ట్రేడింగ్‌లో అదరగొట్టాయి. రైల్వే శాఖ నుంచి రూ.956.8 కోట్లు విలువైన కొత్త ఆర్డర్ అందుకున్నట్లు కంపెనీ ప్రకటించిన క్రమంలో ఈ స్టాక్ దూసుకెళ్లింది. గురువారం నాటి ట్రేడింగ్ ఇంట్రా డేలో చూసుకుంటే ఈ స్టాక్ ధర ఒక దశలో 9.5 శాతం మేర పెరిగి రూ. 398 స్థాయిని తాకింది.

ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ స్థాయి కూడా ఇదే కావడం గమనార్హం. అయితే, మార్కెట్ ముగిసే సమయానికి లాభాల స్వీకరణతో కాస్త తగ్గి రూ.370 వద్ద స్థిరపడింది. ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ.14,930 కోట్లుగా ఉంది. అలాగే 52 వారాల కనిష్ఠ ధర రూ. 368గా ఉంది. స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. జుపిటర్ వ్యాగన్ లిమిటెడ్ కంపెనీ రైల్వే శాఖకు 2,237 వ్యాగన్‌లు తయారు చేసి సరఫరా చేసేందుకు డీల్ కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్ట్ విలువ రూ. 956.87 కోట్లుగా ఉంటుందని కంపెనీ తెలిపింది. జూపిటర్ వ్యాగన్స్ లిమిటెడ్ రైల్వే వ్యాగన్లు, ప్యాసింజర్ కోచ్‌లు, వ్యాగన్ విడి భాగాలు, కాస్టింగ్‌లు తయారు చేస్తుంది.

ఈ కంపెనీ రెవెన్యూ ఈ ఆర్థిక ఏడాది క్యూ3లో 39 శాతం పెరిగి రూ. 644 కోట్ల నుంచి రూ. 896 కోట్లకు పెరిగింది. నికర లాభం 80 శాతం పెరిగి రూ. 83 కోట్లకు చేరింది. సంస్థాగత కొనుగోలుదారులకు 1,28,06,595 కొత్త ఈక్విటీ షేర్లను జారీ చేసింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ ద్వారా రూ. 403 కోట్లను సమీకరించింది. జూపిటర్ వ్యాగన్స్ లిమిటెడ్ షేర్లు ఈ సంవత్సరం ఇప్పటి వరకు 20 శాతం లాభాన్ని అందించాయి. గత ఏడాది కాలంలో చూసుకుంటే 272 శాతం మేర పెరిగి ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందించింది. గత ఏడాది క్రితం రూ.1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లయితే.. ఇప్పుడు వాటి వులువ రూ. 3.72 లక్షలు అవుతుంది. అలాగే గత ఐదేళ్లలో చూసుకుంటే దాదాపు 600 శాతం రిటర్నులు ఇచ్చింది.

అంటే 5 ఏళ్ల క్రితం రూ.1 లక్ష ఇన్వెస్ట్ చేసిన వారికి ఇప్పుడు వాటి విలువ రూ. 7 లక్షలు అవుతుంది. మరోవైపు.. స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్ తో కూడుకుని ఉంటాయి. పెట్టుబడి పెట్టే ముందు అన్ని తెలుసుకుని, నిపుణుల సలహాలు తీసుకుని ఇన్వెస్ట్ చేయాలి.

**జూపిటర్ వ్యాగన్స్ లిమిటెడ్ రైల్వే వ్యాగన్లు, ప్యాసింజర్ కోచ్‌లు, వ్యాగన్ విడి భాగాలు, కాస్టింగ్‌లు తయారు చేస్తుంది. ఈ కంపెనీ రెవెన్యూ ఈ ఆర్థిక ఏడాది క్యూ3లో 39 శాతం పెరిగి రూ. 644 కోట్ల నుంచి రూ. 896 కోట్లకు పెరిగింది. నికర లాభం 80 శాతం పెరిగి రూ. 83 కోట్లకు చేరింది. సంస్థాగత కొనుగోలుదారులకు 1,28,06, 595 కొత్త ఈక్విటీ షేర్లను జారీ చేసింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూష నల్ ప్లేస్‌మెంట్ ద్వారా రూ. 403 కోట్లను సమీకరించింది. జూపిటర్ వ్యాగన్స్ లిమిటెడ్ షేర్లు ఈ సంవత్సరం ఇప్పటి వరకు 20 శాతం లాభాన్ని అందించాయి.**

# తమ పౌరులకు అమెరికా హెచ్చరికలు



ఉక్రెయిన్‌తో గత రెండేళ్లుగా దండయాత్ర సాగిస్తోన్న రష్యాపై అంతర్జాతీయ సమాజం ఆంక్షలు విధించింది. అయినా సరే పుతిన్ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఈ ఆంక్షలను బేఖాతరు చేస్తూ యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్యా రాజధాని మాస్కో నగరంలో ఉగ్రదాడులకు ప్లాన్ చేసినట్టు అమెరికా నిఘా వర్గాలు పసిగట్టాయి. దీంతో అక్కడ తమ పౌరుల భద్రత కోసం అడ్వైజరీ జారీచేసింది. వచ్చే రెండు రోజుల్లో భారీ పేలుళ్ల జరుగుతాయని అంచనా వేసింది.

రష్యాలోని తమ పౌరులకు అమెరికా హెచ్చరికలు చేసింది. మాస్కోలోని రద్దీ ప్రాంతాలు, జన సమూహాలకు దూరంగా ఉండాలని, తీవ్రవాదులు దాడికి ప్లాన్ చేశారని రష్యాలోని అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరించింది. తక్షణమే రష్యాను విడిచిపెట్టాలని పదేపదే కోరిన రాయబార కార్యాలయం.. ముప్పు స్వభావం గురించి పూర్తి వివరాలను మాత్రం వెల్లడించలేదు. అయితే, గుమిగూడి ఉండొద్దని, చుట్టూ పరిసరాల గురించి గమనించాలని సూచించింది.

మాస్కోలో జనసమూహాలు,కచేరీలను లక్ష్యంగా చేసుకుని దాడులకు తీవ్రవాదులు కుట్రలు చేశారన్న నివేదికలను పర్యవేక్షిస్తోంది.. రాబోయే 48 గంటల్లో పెద్ద సమావేశాలకు దూరంగా ఉండాలని అమెరికా పౌరులకు సూచిస్తున్నాం' అని రాయబార కార్యాలయం తన వెబ్‌సైట్‌లోని పేర్కొంది. ఉక్రెయిన్‌పై దండయాత్ర.. 1962 క్యూబా సంక్షోభం తర్వాత పశ్చిమ దేశాలతో రష్యా సంబంధాలలో లోతైన సంక్షోభాన్ని రేకెత్తించింది. ఉక్రెయిన్‌కు సాయంగా పశ్చిమ దేశాలు తమ సైనికులను పంపితే అణు యుద్ధాన్ని ఎదుర్కొక తప్పదని పుతిన్ హెచ్చరించారు. అమెరికాతో సంబంధాలు ఎన్నడూ లేనంత అధ్వాన్నంగా ఉన్నట్టు మాస్కో పేర్కొంది. ఉక్రెయిన్‌కు ఆర్థిక, ఆయుధాలు, తెలివితేటలతో మద్దతు ఇవ్వడం ద్వారా అమెరికా రష్యాకు వ్యతిరేకంగా పోరాడుతోందని మండిపడింది.

# ప్రాణాలు తీస్తున్న ప్యారెట్ ఫీవర్.. లక్షణాలు ఏంటంటే?

ఇప్పుడు ఈ వ్యాధి ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర భయాందోళనలు రేకెత్తిస్తోంది. యూరప్ దేశాల్లో ఈ ప్యారెట్ ఫీవర్ పేరు చెబితేనే అక్కడివారు గజగజ వణికిపోతున్నారు. ఈ ప్యారెట్ ఫీవర్ కారణంగా ఇప్పటివరకు యూరప్ దేశాల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇంతకీ అసలు ఈ ప్యారెట్ ఫీవర్ అంటే ఏంటి. దాని లక్షణాలు ఎలా ఉంటాయి. అది ఎలా వ్యాప్తి చెందుతుంది అనే విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం. కరోనా మహమ్మారి కొన్నేళ్లుగా ప్రపంచాన్ని గడగడలాడిస్తోంది. ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు ఈ కొవిడ్ వైరస్ ధాటికి అతలాకుతలం అయ్యాయి. ఈ క్రమంలోనే తాజాగా మరో వ్యాధి భయభ్రాంతులకు గురి చేస్తోంది. ప్యారెట్ ఫీవర్ అనే వ్యాధి ప్రస్తుతం యూరప్ దేశాలకు చుక్కలు చూపిస్తోంది. బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ వల్ల వ్యాప్తి చెందే ఈ ప్యారెట్ ఫీవర్ కారణంగా యూరప్ దేశాల్లో ఇప్పటివరకు మృతుల సంఖ్య ఐదుకు చేరింది. ఇక ఈ ప్యారెట్ ఫీవర్ కేసుల సంఖ్య కూడా భారీగా పెరుగుతుండటంతో ప్రపంచ దేశాలు తీవ్ర కలవరపాటుకు గురవుతున్నాయి. ఐరోపా దేశాలైన ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్వీడన్, నెదర్లాండ్స్ దేశాల్లో ఈ ప్యారెట్ ఫీవర్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. ఇప్పటివరకు ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ-డబ్ల్యూహెచ్‌ఓ తాజాగా వెల్లడించింది. ఈ ప్యారెట్ ఫీవర్ వ్యాధి వ్యాప్తిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని పేర్కొంది. క్లామిడియా పిట్టాసి అనే బ్యాక్టీరియా వల్ల పిట్టకోసిస్ అనే వ్యాధి వస్తుంది. ఈ పిట్టకోసిస్ వ్యాధినే ప్యారెట్ ఫీవర్‌గా పిలుస్తున్నారు. పౌల్ట్రీ, అడవి, పెంపుడు పక్షుల వల్ల ఈ ప్యారెట్ ఫీవర్ వ్యాప్తి చెందుతుంది. ఇన్‌ఫెక్షన్ సోకిన పక్షుల్లో వ్యాధి లక్షణాలు కనిపించకపోయినప్పటికీ ఈ ప్యారెట్ ఫీవర్ సంక్రమించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే ఈ ప్యారెట్ ఫీవర్ వ్యాప్తి యూరోపియన్ దేశాల్లోనే ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. గత 5 ఏళ్లుగా యూరప్ దేశాల్లో పదుల సంఖ్యలో కేసులు నమోదైనట్లు ఆయా దేశాల్లో లెక్కలు చెబుతున్నాయి. కానీ ఈ కేసుల కంటే నిజానికి ఈ సంఖ్య మరింత




ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే అమెరికా వ్యాధి నియంత్రణ, నిర్మూలన కేంద్రం రంగంలోకి దిగింది. ఈ ప్యారెట్ ఫీవర్ సోకిన పక్షులు స్రవించే వ్యర్థాలతోపాటు వాటి నుంచి వచ్చే ధూళి కణాలను పీల్చడం వల్ల ఈ వ్యాధి మనుషులకు సోకే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇవి మాత్రమే కాకుండా పక్షులు కరవడం వల్ల కూడా నేరుగా మానవులకు ఈ ప్యారెట్ ఫీవర్ వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆ ప్యారెట్ ఫీవర్ సోకిన జంతువులను తినడం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందదని స్పష్టం చేశారు. ఇక మనుషులకు సోకిన తర్వాత ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందడం సాధ్యమే అయిన ప్పటికీ.. ఇప్పటివరకు ఇలాంటి సంఘటనలు జరిగిన దాఖ లాలు లేవని పలు అధ్యయ నాలు వెల్లడిస్తున్నాయి. ఇక ఈ ప్యారెట్ ఫీవర్ సోకిన వారికి వ్యాధి లక్షణాలు సాధారణం గానే కనిపిస్తాయి. అయితే 5 రోజుల నుంచి 14 రోజుల తర్వాతే ఈ లక్షణాలు బయటికి వస్తాయి. తల, కండ రాల నొప్పి, పొడి దగ్గు, జ్వరం, చలిగా ఉండ టం వంటి లక్షణాలు ఉంటాయని డాక్టర్లు వెల్లడించారు. ఇక ఈ ప్యారెట్ ఫీవర్ చికిత్సలో యాంటీ బయాటిక్స్ సమర్థవంతంగా పనిచేస్తా యని గుర్తించారు. అయితే ఈ ప్యారెట్ ఫీవర్ కారణంగా మరణించడం చాలా అరుదు అని చెబుతున్న ప్పటికీ.. ఇప్పటివరకు ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

# మోదీ మహిళా దినోత్సవ కానుక



దేశీయ దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ సహ-వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తికి మరో అరుదైన అవకాశం దక్కింది. ఇన్ఫోసిస్ మాజీ ఛైర్మన్‌గా.. రచయిత గా తనకంటూ ఓ ప్రత్యేకత చాటుకున్నారు సుధా మూర్తి. తాజాగా, పెద్దల సభకు ఆమెను నామినేట్ చేస్తూ రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ స్వయంగా తెలియజేశారు. తన కుమార్తె అక్షతామూర్తి మూడు నెలల పాపగా ఉన్నప్పుడు తల్లిదండ్రుల వద్ద ఉంచాల్సి వచ్చింది. ఇన్ఫోసిస్ మాజీ ఛైర్మన్, రచయిత్రి సుధామూర్తిని రాజ్యసభకు నామినేట్ చేస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. సుధామూర్తి నియామకానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపినట్టు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్య మం ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ప్రధాని తెలియజేశారు. సుధామూర్తిపై ఈ సంద ర్భంగా ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. సామాజిక సేవ, విద్యలో ఆమె చేసిన సేవలను మోదీ కొనియాడారు. 'సుధామూర్తిని రాజ్యసభకు రాష్ట్రపతి నామినేట్ చేశారనే వార్త చెప్పడానికి సంతోషిస్తున్నాను.. సామాజిక సేవ, దాతృత్వం, విద్యతో సహా విభిన్న రంగాలకు సుధా జీ చేసిన కృషి అపారమైనది.. స్ఫూర్తిదాయకం. ఆమె రాజ్యసభలో ఉండటం మన 'నారీ శక్తికి శక్తివంతమైన నిదర్శనం.. . దేశ సమర్థతని, మహిళల శక్తిని పెంచాలన్న మా లక్ష్యానికి ఇదో గొప్ప ఉదాహరణ' అని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇక, ఇన్ఫోసిస్ ఎదుగుదలలో సుధామూర్తి శ్రమ ఎంతగానో ఉంది. ఆ సంస్థకు ఛైర్మన్ హోదాలోనూ పనిచేశారు. ప్రస్తుతం 83.92 బిలియన్ డాలర్ల విలువ కలిగిన స్థాయికి చేరిన ఇన్ఫోసిస్ ప్రారంభంలో చాలా సవాళ్ళను ఎదుర్కొన్నట్లు, దాని కోసం అనేక త్యాగాలను చేయాల్సి వచ్చినట్లు సుధామూర్తి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తమ కుమార్తె అక్షతా మూర్తిని మూడు నెలల చంటిబిడ్డను తమ తల్లిందండ్రుల దగ్గర వదిలిపెట్టాల్సి వచ్చిందని వెల్లడించారు. ఒక కంపెనీ స్థాపించినప్పుడు.. ఎదురయ్యే కష్టమైన ఎన్నో సవాళ్ళను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని సుధామూర్తి చెప్పారు. పిల్లల పెంపకం విషయంలోనూ చాలా జాగ్రత్తగా ఉండాలని ఒక సంద ర్భంలో సూచించారు. 'ఎవరి కలలు వారివే. తల్లిదండ్రులు తమ కలలను పిల్లల మీద రుద్దకూడదు. పిల్లలు ప్రతి ఒక్కరికీ తమకంటూ కొన్ని ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు ఉంటాయి. వాటిని తల్లిదండ్రులు గౌరవించాలి.. వ్యక్తి గౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని గుర్తించడానికి డబ్బు ప్రామాణికం కాదు. క్లాసులోని పిల్లల్లో కొందరు ఎక్కువ డబ్బు ఉన్న ఇంటి వాళ్లు ఉంటారు. కొందరు తక్కువ డబ్బు ఉన్న వాళ్లు ఉంటారు. అందరితో ఒకేరకంగా స్నేహంగా మెలగాలని పిల్లలకు నేర్పించాలి' అని చెబుతారు సుధామూర్తి.

# విమానం గాల్లో ఉండగా ఊడిపోయిన టైరు..





అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన విమానం కొద్దిసేపటికే దాని టైరు ఊడిపడిపోయింది. ఈ సమయంలో పైలట్ అప్రమత్తంగా వ్యవహరించి ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. గురువారం అమెరికాలోని జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విమానం గాల్లో ఉండగా.. దాని టైరు ఊడిపడింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించి ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో త్రుటిలో ప్రమాదం తప్పింది. అమెరికాకు చెందిన యునైటెడ్ ఎయిర్‌లైన్స్ విమానం బోయింగ్ 777-200 శాన్‌ఫ్రాన్సిస్కో అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి జపాన్‌లోని ఒసాకాకు బయల్దేరింది. స్థానిక కాలమానం ప్రకారం గురువారం ఉదయం ఈ విమానం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే వెనుక వైపున ల్యాండింగ్ గేర్‌లోని టైరు ఊడిపోయింది. అది విమానాశ్రయంలోని పార్కింగ్ లాట్‌లో ఉన్న కారుపై బలంగా పడటంతో వాహనం ధ్వంసమైంది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. టైరు ఊడిన విషయాన్ని గమనించిన పైలట్లు వెంటనే విమానాన్ని దారిమళ్లించారు. లాస్‌ఏంజిల్స్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. అది సురక్షితంగా ల్యాండ్ అయ్యిందని.. ప్రయాణికులను మరో విమానంలో గమ్యస్థానానికి చేర్చినట్టు ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి. ఘటన సమయానికి విమానంలో 235 మంది ప్రయాణికులు, 14 మంది సిబ్బంది ఉన్నారు. బోయింగ్ 777 విమానాల్లో రెండు ల్యాండింగ్ గేర్‌లకు ఆరు చొప్పున టైర్లు ఉంటాయి. చక్రాలు ఊడినా, డ్యామేజ్ అయినా విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యేలా ఈ డిజైన్ చేశారు. తాజా ఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఎయిర్‌పోర్ట్ అధికార ప్రతినిధి డౌగ్ యాకేల్ మాట్లాడుతూ.. 'విమానం బయలుదేరిన కొద్దిసేపటికే ఎడమ వైపు మెయిన్ ల్యాండింగ్ గేర్ వద్ద ఉన్న ఆరు టైర్లలో ఒకటి విడిపోయి, పార్కింగ్ స్థలంలో కారుపై పడింది... దాని వెనుక కిటికీ పగలడం వంటి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.. ఆపై సమీపంలోని కంచెను తాకింది.. అదృష్టవశాత్తూ ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు' అని తెలిపారు.



# ఫిట్‌గా, యాక్టివ్‌గా ఉంటారు..!









గృహిణులు శరీరానికి వ్యాయామం ఉండట్లేదని ఫీల్ అవుతూ ఉంటారు. రోజంతా ఇంటిపనులతోనే సరిపోతుంది.. ఇక వ్యాయామాలని సమయం ఎలా కేటాయించాలని బాధపడుతూ ఉంటారు. అయితే.. ఇంటి పని చేస్తూ కూడా ఫిట్‌గా ఉండొచ్చని నిపుణులు అంటున్నారు. గిన్నెలు శుభ్రం చేసుకోవడం, బట్టలు ఉతకడం.. ఇంటిని క్లీన్ చేసుకోవడం.. ఇలా మనం చేసే ప్రతి పనీ మన శరీరానికి వ్యాయామంలా పని చేస్తాయని నిపుణులు అంటున్నారు.? తుడిస్తే.. వెన్నెముక స్ట్రాంగ్ అవుతుంది.. ఇల్లు ఊడవడం, తుడవడం.. లాంటి పనులంటే చాలామంది ఇంట్రెస్ట్ చూపించరు. కానీ ఈ పనులు చేస్తే.. భుజాల్లోని కండరాల్లో కదలికలు జరిగి.. అవి మరింత దృఢమవుతాయి. అలాగే వెన్నెముక కూడా నిటారుగా ఉంటుంది. నిల్చొని చేస్తే.. కాళ్లు స్ట్రాంగ్ అవుతాయ్.. ఇంట్లో ఆడవాళ్లు ఎక్కువగా నిలబడే పనిచేస్తూ ఉంటారు. రోజంతా నిలబడి ఉంటే.. కాళ్లు లాగేస్తూ ఉంటాయి, లేదంటే 'నడుం నొప్పి వస్తుంది'. కొందరికైతే.. నీరసం కూడా వచ్చేస్తూ ఉంటుంది. ఇలా నిలబడి పనిచేస్తే..కాళ్లు, నడుం భాగంలోని కండరాలు దృఢమవుతాయని చెబుతున్నారు. షెల్ఫ్‌లు క్లీన్ చేస్తే.. ఇంట్లో ఉండే షెల్ఫ్‌లు, వస్తువులు శుభ్రం చేసేటప్పుడు మన భుజాలను పైకి, కిందికి కదపాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల భుజాల్లోని కండరాల్లో కదలికలు జరిగి అవి మరింత దృఢమవుతాయి. బట్టలు ఉతికి, ఆరేస్తే.. పొట్టలోని కండరాలకు మంచి వ్యాయామం అందుతుంది. అలాగే శరీరంలోని అనవసర క్యాలరీలు కూడా ఖర్చవుతాయి. కాబట్టి ఎప్పుడూ వాషింగ్ మెషీన్‌పై ఆధారపడకుండా.. అప్పుడప్పుడూ చేత్తో ఉతకడం అలవాటు చేసుకోండి. బట్టలు ఇంట్లోనే ఐరన్ చేసుకుంటే.. భుజాలు, కాళ్ల పిక్కల్లోని కండరాలకు వ్యాయామం అందుతుంది. బరువులెత్తితే.. మంచిదే.. ఇంటి పనుల్లో.. బరువులెత్తడం, వస్తువుల ను ఒకచోట నుంచి మరోచోటుకి మార్చడం కామన్. వీటి వల్ల కూడా శరీరానికి మంచి ఎక్సర్‌సైజ్ అందుతుంది. ఇలాంటి పనులు చేయడం వల్ల వెన్నెముక స్ట్రాంగ్ అవుతుంది. మోకాళ్ల సమస్యలూ రావు. అలాగే నడవడం, వంగడం లాంటివి చేస్తే.. నడుము స్ట్రాంగ్ అవుతుంది.

# ఆవనూనె ఇలా వాడితే గుండె, కీళ్ళ సమస్యలు దూరం..









చలికాలం వచ్చిందంటే మనం ప్రతి విషయాల్లోనూ మార్పులు చేయాలి. అలాంటి వాటిలో నూనె కూడా మార్చాలి. అందుకోసం ఆవ నూనె వాడడం మంచిది. ఆవాల నూనెతో ఉపయోగాలు

ఆవాల నూనెతో ఉపయోగాలు

చలికాలంలో ఉదయం ఎక్కువగా చలి ఉంటుంది. ఇది బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్స్ ఎక్కువగా స్ప్రెడ్ అవుతుంటాయి. ఇలాంటప్పుడు అనేక సమస్యలు వస్తాయి. వీటిని తగ్గించేందుకు మెడిసిన్ వాడతాం. అయితే, సమస్య వచ్చాక బాధపడే బదులు రాకముందే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మంచిది కదా. అందులో భాగంగా ఆవనూనె చాలా హెల్ప్ చేస్తుంది. దీనిని వాడితే అనేక సమస్యల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు. ఆయుర్వేదంలో ఆవనూనెలో ఎక్కువగా ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి మన బాడీకి విటమిన్ ఇ, మినరల్స్‌తో పాటు పోషకాలను అందిస్తాయి. చలికాలంలో ఆవనూనె తీసుకోవడం చాలా మంచిది. దీని వల్ల చాలా లాభాలు ఉన్నాయి.

గుండె ఆరోగ్యానికి.. ఆవాల నూనెలో ఒమేగా 3, ఒమేగా 6 మూలకాలు ఉన్నాయి. ఇవి శరీరంలో రక్త ప్రసరణ సులభతరం చేస్తాయి. రక్తపోటుని కంట్రోల్ చేయడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని పెంచుతుంది. కాబట్టి, చలికాలంలో వంటల్లో ఆవ నూనె వాడడం వల్ల గుండె సమస్యలు దూరమవుతాయి.

జలుబు, దగ్గు.. జలుబు, దగ్గు సమస్యలతో బాధపడేవారు ఆవ నూనె వాడడం వల్ల రిలీఫ్‌గా ఉంటుంది. ఇందుకోసం కొద్దిగా ఛాతీపై ఆవ నూనె వేసి రుద్దాలి. దీని వల్ల ఛాతీలో పేరుకుపోయిన కఫం తగ్గిపోతుంది. దీని వల్ల బాడీలోని అదనపు నీరు కూడా తగ్గిపోతుంది. చాలా మందికి జలుబు ఎక్కువై శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బందిగా ఉంటుంది. అలాంటివారు ఆవ నూనె రాస్తే సమస్య తగ్గిపోతుంది. అదే విధంగా వేడి నీటిలో కొద్దిగా ఆవ నూనె వేసి ఆవిరిపట్టినా ప్రయోజనం ఉంటుంది.

కీళ్ళనొప్పులు.. కలికాలంలో కాళ్ళు, చేతుల నొప్పులు ఉంటాయి. అందుకోసం ఆవ నూనెని చేసి వంట చేస్తే ఎముకల సంబంధిత సమస్యల దూరమవుతాయి. దీనికోసం వెల్లుల్లిని ఆవా నూనెలో వేసి మరిగించి నొప్పి ఉన్న చోట మసాజ్ కూడా చేయొచ్చు.

ఆర్థరైటిస్.. చలికాలంలో ఎముకల సమస్యలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, గోరువెచ్చని ఆవ నూనెని మసాజ్ చేస్తే రక్త ప్రసరణ పెరిగి కీళ్ళనొప్పులు, తీవ్రంగా ఉండే నొప్పులు దూరమవుతాయి.

నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# చలికాలంలో మీ గుండె జాగ్రత్త..!









శీతాకాలంలో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. వాతావరణ ఉష్ణోగ్రతలు వేగంగా తగ్గిపోవటానికీ, గుండె జబ్బులకీ మధ్య సంబంధం ఉందని స్వీడన్‌లోని లండ్ విశ్వవిద్యాలయం పరిశోధనలు స్పష్టం చేశాయి. చలికాలం హృదయ ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. ముఖ్యంగా, ఇప్పటికే గుండె సమస్యలు ఉన్నవారు.. చాలా జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. ఈ సీజన్‌లో ఎక్కువగా కరోనరీ ఆర్టరీ డిసీజ్ ముప్పు పెరుగుతుంది. ఈ సీజన్‌లో గుండె సమస్యలు రావడానికి కారణాలు, లక్షణాలు, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో హోమియోపతి వైద్యురాలు వందనా గులాటీ మనకు వివరించారు.

గుండె సమస్యలు ఎందుకు వస్తాయి.. గుండె కండరాలకు రక్తాన్ని సరఫరా చేయడానికి బాధ్యత వహించే కొరోనరీ ధమనులు ఇరుకైనప్పుడు హార్ట్ బ్లాక్ ఏర్పడ్నుంది. సూర్యరశ్మి తక్కువగా ఉండటం, చల్లగాలులు తీవ్రంగా వీచటం, వాతావరణంలో తేమ ఎక్కువగా ఉండటం.. ఇలాంటి పరిస్థితుల్లో మన శరీరంలో ఉష్ణోగ్రతను నెగ్గుకొచ్చే శక్తి తగ్గిపోయి.. ఆ ప్రభావం నేరుగా ఒంట్లోని అవయవాల మీద పడుతోంది. (థర్మల్ కండక్షన్). దీంతో రక్తనా ళాలు చలికి ప్రతిస్పందించి.. ధమనుల్లో రక్తపోటు పెరిగిపోయి.. తీవ్రమైన వణుకు, గుండెపోటు రావడానికి ఆస్కారం ఉంటోందని నిపుణులు అంటున్నారు. చల్లని వాతావరణంలో రక్తపోటు పెరుగుతుంది, ఇది గుండెపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. ఇది గుండె సమస్యలు ముప్పును పెంచుతుంది.

ఇవి తింటే.. గుండె సమస్యలు రావు..!

ఈ లక్షణాలు కనిపిస్తాయి..

ఛాతీ నొప్పి, అసౌకర్యం

తరచుగా ఛాతీ బిగుతుగా అనిపించడం, ఒత్తిడిగా అనిపించడం జరుగుతుంది.

శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది

చిన్న పని చేసినా.. అలసటగా, బలహీనంగా అనిపిస్తుంది. గుండెకు రక్త ప్రసరణ తగ్గి.. మూర్ఛ, మైకము వస్తాయి.

వెచ్చగా ఉండండి..

ఈ సీజన్‌లో గుండె సమస్యలు, గుండె పోటు నుంచి రక్షణ పొందడానికి.. వెచ్చగా ఉండటం చాలా ముఖ్యం. మీరు వెచ్చగా ఉండటానికి ఉన్ని దుస్తులు ధరించండి. ఇవి చలి నుంచి.. రక్తనాళాలు కుంచించుకుపోకుండా నిరోధిస్తుంది.

రోజూ వ్యాయామం చేయండి..

గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, రోజూ వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. వ్యాయామం మీ గుండెకు రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. చలికాలంలో బయట వ్యాయామం చేయడం కంటే.. ఇంట్లోనే వర్క్అవుట్స్ చేయండి.

హెల్తీ డైట్ తీసుకోండి.. మీ గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి.. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రొటీన్లు తీసుకోండి. వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లు, పీచు గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

ఒత్తిడి తగ్గించుకోండి..

ఒత్తిడి కారణంగానూ గుండె సమస్యల ముప్పు పెరుగుతుంది. ఒత్తిడి తగ్గడానికి దోహదం చేసే ప్రాణాయామం, ధ్యానం వంటి వాటితో గుండెజబ్బు ముప్పు 48% వరకు తగ్గుతున్నట్టు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. కాబట్టి రోజూ కొంతసేపు ప్రశాంతమైన వాతావరణంలో వీటిని సాధన చేయడం మంచిది. నీళ్లు పుష్కలంగా తాగండి, ఎందుకంటే డీహైడ్రేషన్ గుండెపై ఒత్తిడిని కలిగిస్తుంది.

# ఇంట్లోనే పెడిక్యూర్ చేసుకోండిలా..!



బ్యూటీ పార్లర్‌లో పెడిక్యూర్ కోసం వందల రూపాయలు ఖర్చు చేస్తూ ఉంటారు. ఇంట్లోనే కొన్ని సహజ పదార్థాలతో మీ పాదాలను మెరిపించేయండి.

అందంగా ఉండాలని ఎవరికుండదు? అందంగా కనిపించడానికి ప్రయత్నం చేయని వారుండరు. ఈ రోజుల్లో.. జుట్టు నుంచి పాదాల వరకూ ప్రతి ఒక్కటీ అందంగా ఉండాలి అని కోరుకునే అమ్మాయిలే ఎక్కువ. అందం కోసం ఎంత ఖర్చైనా పెడుతున్నారు. మృదువైన, అందమైన కాళ్ల కోసం.. పార్లర్‌లో పెడిక్యూర్ చేయించుకుంటూ ఉంటారు. కొన్ని సార్లు పాదాలకీ అంత ఖర్చెందుకు అనిపిస్తుంది. ఇంట్లోనే కూర్చుని సహజ పదార్థాలతో మీ పాదాలను అందంగా, మృదువుగా మార్చుకోవచ్చు. అది ఎలానో ఈ స్టోరీలో చూద్దాం.

ముందుగా కాలి గోళ్ల పెయింట్‌ను తొలగించండి. తరువాత గోళ్లను అనుకున్న రీతిలో కట్ చేసుకోండి. ఆ తరువాత ఒక టబ్‌లో గోరువెచ్చని నీళ్ల తీసుకుని దానిలో చిటికెడు ఉప్పు, సుగంధ నూనే, నిమ్మరసం షాంపు వేసి 30 నిమిషాల పాటు పాదాలను నానబెట్టండి. ఉప్పును చేర్చటం వల్ల పాదాల్లోని దుమ్మును దూరం చేసి చర్మాన్ని మృదువుగా చేస్తుంది.

మంచి ప్యూమిస్‌స్టోన్‌తో మురికి వదిలేంత వరకూ స్క్రబ్ చేయాలి. లేదా గరుకుగా ఉండే పిండితో మడమలు అరికాళ్లు శుభ్రంగా రుద్దాం. పాదాల చుట్టూ పేరుకున్న మృతకణాలు, తెల్లనిపొర తొలగిపోయి మృదువుగా మారతాయి.

ఈ ప్రక్రియ మొత్తం పూర్తయిన తరువాత మర్దనా ఆయిల్ లేదా మాయిశ్చరైజర్‌తో పాదాలను మొదట సుతిమెత్తంగా, తరువాత కాస్త గట్టిగా మసాజ్ చేసుకోండి.

ఇప్పుడు స్క్రబ్ చేసుకోవడానికి రెండు స్పూన్ల కొబ్బరి నూనె, నాలుగు చెంచాల చక్కెర, స్పూన్ చొప్పున నిమ్మరసం, తేనెలను ఒక గిన్నెలో వేసి బాగా మిక్స్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని వేళ్లు, అరికాళ్లకు మసాజ్ చేసి, ఆపై నీటితో కడిగేసుకోవాలి. ఆ తర్వాత మాయిశ్చరైజర్ అప్లై చేసుకోండి.


వారానికి రెండు సార్లు ఇలా..

పాదాలను మెరిపించడంలో అరటితొక్కలు చక్కగా పనిచేస్తాయి. అరటితొక్కలను పాదాలపైన రుద్దితే మృతకణాలు, దుమ్మూ ధూళీ తొలగిపోతాయి. అరటి తొక్కలను ముక్కలుగా తరిగి కొద్దిగా తేనె వేసి పేస్టు చేయాలి. ఈ పేస్టుని పాదాలకు రాయాలి. అరగంట తరువాత సాధారణ నీటితో కడిగేయాలి. ఇలా వారానికి రెండుసార్లు ఇలా చేయడం వల్ల పాదాలు మృదువుగా మారడంతో పాటు, చక్కగా మెరుస్తాయి.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# శీతాకాలంలో మీ పిల్లల కళ్లను రక్షించడానికి..





శీతాకాలంలో పిల్లల కళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ఎందుకంటే.. కఠినమైన వాతావరణం వారి కళ్ల పై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అలెర్జీలు, కంటి వాపు, పొడిబారడం, కళ్ల నుంచి నీరు రావడం, కండ్లకలక వంటి సాధారణ వైరల్ ఇన్‌ఫెక్షన్లు.. ఎక్కువగా ఎటాక్ చేస్తుంటాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని ఈ సీజన్‌లో మీ పిల్ల కంటి ఆరోగ్యంపై మరింత కేర్ తీసుకుంటే మంచిది. కోయంబత్తూర్‌లోని శంకర ఐ హాస్పిటల్‌లోని పీడియాట్రిక్ ఆప్తాల్మాలజిస్ట్ డాక్టర్ రాజేష్ ప్రభు.. చలికాలంలో చిన్నారుల కంటి సంరక్షణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో మనకు వివరించారు.

రెప్పలు వేయమని గుర్తుచేయండి..

సాధారణంగా కొన్ని సెకన్లకోసారి కళ్లు ఆర్పుతాం. దీని ద్వారా కళ్లకు అలసట తగ్గడమే కాదు.. పొడిబారకుండానూ ఉంటాయి. ఈ డిజిటల్ జనరేషన్‌లో పిల్లలు ఫోన్లకు బాగా ఎడిక్ట్ అయ్యారు. గ్యాడ్జెట్లను చూసేప్పుడు కన్నులు ఆర్పడం మర్చిపోతూ ఉంటారు. దీంతో కళ్ల మంటలు, నీరు కారడం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి. కనురెప్పలు వేయమని వారికి, తరుచు గుర్తుచేయండి. అంతేకాదు, ఓ నిమిషం పాటు అదేపనిగా కనురెప్పలు మూయడం, తెరవడం చేయమనండి. అలాగే రోజులో గుర్తుంచుకొని మరీ ఇలా కొన్ని సెకన్లు చేయమనండి. కంటిచూపు సమస్యలు రాకపోవడమే కాదు, ఏకాగ్రతా పెరుగుతుంది.

సరిపడా నీరు తాగిపించండి..

సరిపడా నీళ్లు, ద్రవ పదార్థాలు తీసుకుంటే.. శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. సరిపడా నీళ్లు శరీరాన్ని క్లీన్ చేస్తుంది, టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. అంతేకాకుండా.. కంటి ఒతత్తిడిని తగ్గిస్తతుంది. మీ చిన్నారి హైడ్రేట్‌గా ఉండటానికి సరిపడా నీరు, ద్రవ పదార్థం అందించండి. రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు ఇవ్వండి.

పైకి.. కిందకి..గంటల కొద్దీ చదవడం, అదే పనిగా గ్యాడ్జెట్లను చూస్తూ కూర్చోవడం .. కళ్లపై ఒత్తిడిని పెంచుతుంది. రెండు కళ్లనూ పైకీ, కిందకీ నెమ్మదిగా పలుమార్లు తిప్పాలి. తర్వాత అన్ని మూలలూ కలిసేలా గుండ్రంగా తిప్పాలి. ఇలా మూడు సెట్లలా చేయిస్తే చాలు. ఈ వ్యాయామం కంటిని ఆరోగ్యంగా ఉంచుతుంది. శీతాకాలం ఎండ తక్కువగా ఉన్నా.. యూవీ కిరణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కంటికి హాని చేస్తాయి. మీ చిన్నారి కంటిని రక్షించడానికి.. వాళ్లు కూలింగ్ గ్లాసెస్ ధరించేలా చూసుకోండి. కళ్లద్దాలు.. పొగమంచు, వాయు కాలుష్యం నుంచి కూడా వారి కళ్లను రక్షిస్తాయి. రెండు అరచేతులను ఒకదానికొకటి మృదువుగా రుద్దుకొని కాస్త వేడి పుట్టగానే వాటిని కళ్లపై ఉంచుకోమని చెప్పాలి. దీంతో కళ్లకు రక్తప్రసరణ బాగా జరుగుతుంది. దృష్టి సంబంధిత సమస్యలు రావు. ఇలా 15 సార్లు చేయించాలి. ఆపై మనసులో ఏదైనా ఒక వస్తువును తలచుకుంటూ కళ్లు మూసుకొని అయిదు నిమిషాలు ధ్యానం చేయమనండి. ఇదీ కళ్ల ఆరోగ్యాన్ని రక్షిస్తుంది.

# కడుపు ఇన్ఫెక్షన్ ఉన్నవారు ఇవి తింటే..


















కొందరికి తీసుకున్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోవడం, గ్యాస్ట్రిక్ సమస్యలు, వికారం, వాంతులు వంటి సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయి. ఇవి కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా కావచ్చు. దీన్ని స్టమక్ బగ్ అని కూడా పిలుస్తుంటారు. ఇది జీర్ణవ్యవస్థకు వాపు కలిగించే ఒక ఇన్ఫెక్షన్. ఇది సాధారణంగా.. నోరోవైరస్, రోటవైరస్ కారణంగా వస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ కారణంగా.. వికారం, వాంతులు, అతిసారం, జ్వరం, పొత్తికడుపు నొప్పి వంటి సమస్యలు ఎదురవుతాయి. ఆరోగ్యకరమైన ఆహారంతో.. కడుపులో ఇన్ఫెక్షన్‌ను నయం చేయలేనప్పటికీ.. దీని లక్షణాలను తగ్గించడానికి కొన్ని ఫుడ్స్ సహాయపడతాయి, ఇవి సమస్య నుంచి త్వరగా కోలుకోవడానికి మద్దతు ఇస్తాయి. విరేచనాలు, వాంతులు డీహైడ్రేషన్‌కు దారితీస్తాయి. అందుకే కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా బాధపడేవారు.. సరిపడా నీళ్లు తాగడం చాలా ముఖ్యం. కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా బాధపడేవారు ఎలాంటి ఫుడ్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

అల్లం.. అల్లంలో శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి కడుపు లైనింగ్‌కు ఉపశమనం ఇస్తాయి. అల్లం వికారం నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. కడుపు ఇన్ఫెక్షన్ నుంచి.. ఇబ్బంది పడేవారు, అల్లం టీ తీసుకుంటే కడుపు ఇన్ఫెక్షన్ లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తుంది. వారి డైట్‌లోనూ అల్లం చేర్చుకుంటే మంచిదని నిపుణులు అంటున్నారు.

అరటిపండ్లు.. అరటిపండ్లు.. సులభంగా జీర్ణమవుతుంది. అరటిపండ్లలోని ఫ్యాట్స్, పిండిపదార్థాలు, ప్రోటిన్, ఫైబర్, పొటాషియం, ఫాస్ఫరస్, పెప్టిన్, సుక్రోజ్, ఫ్రక్టోజ్, గ్లూకోజ్, విటమిన్-సి, విటమిన్-బి6 వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అరటిపండ్లలోని ఫైబర్ పేగు కదలికలను మెరుగుపరుస్తుంది. ఇది జీర్ణక్రియకు మేలు చేస్తుంది. కడుపు ఇన్ఫెక్షన్లతో బాధపడేవారు.. పండిన అరటిపండ్లు, అరటిపండు స్మూతీ తీసుకోవాలని నిపుణులు అంటున్నారు.

టోస్ట్.. నార్మల్ టోస్ట్ కడుపులోని అధిక యాసిడ్‌ను గ్రహిస్తుంది. ఇది కడుపు ఇన్ఫెక్షన్ నుంచి ఉపశమనం అందిస్తుంది. మీ డైట్‌లో హోల్‌గ్రేయిన్, గ్లూటెన్ ఫ్రీ టోస్ట్ తీసుకోండి.

పెరుగు.. పెరుగులో ప్రోబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ గట్‌లోని ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను సమతుల్యను పునరుద్ధరిస్తాయి. కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా ఇబ్బందిపడేవారు వారి డైట్‌లో పెరుగు తీసుకోవాలని నిపుణులు అంటున్నారు.

అన్నం.. తెల్ల అన్నం కడుపుకు సున్నితంగా ఉంటుంది, సులభంగా జీర్ణమవుతుంది. దీనిలో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శక్తి స్థాయిలను తిరిగి నింపడానికి సహాయపడతాయి.

చికెన్, కూరగాయలు సూప్.. కడుపు ఇన్ఫెక్షన్ కారణంగా ఇబ్బంది పడేవారు.. చికెన్, కూరగాయలు సూప్ తీసుకుంటే..కడుపుకు సున్నితంగా ఉంటుంది, శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి సహాయపడతాయి. వీటిలో విటమిన్లు, మినరల్స్ కూడా అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియకు కూడా మేలు చేస్తుంది.,

లీన్ ప్రోటీన్.. ఉడికించిన చికెన్, చేపలు, టోఫు వంటి లీన్ ప్రొటీన్ మూలాలను తీసుకోవడం వల్ల కండరాల కణజాలాన్ని బాగు చేయడాని, నిర్వహించడానికి తోడ్పడతాయి. ఎక్కువ మసాలాలు లేకుండా.. మైల్డ్‌గా తీసుకోండి.

చామంతి టీ.. చమోమిలే టీలో ఓదార్పు గుణాలు ఉన్నాయి, ఇది కడుపు నొప్పి నుంచి ఉపశమనం ఇవ్వడానికి.. తోడ్పడతాయి. ఇది జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. ఇది ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తుంది. కడుపు ఇన్ఫెక్షన్లతో బాధపడేవారు.. చామంతి టీ తీసుకోవాలని నిపుణులు అంటున్నారు.



# జాన్వీకి గిఫ్ట్‌గా లగ్జరీ కారు

బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు సర్‌ప్రైజ్ గిఫ్ట్‌ను అందించింది బిర్లా వారసురాలు అనన్య బిర్లా. దాదాపు రూ. 5 కోట్ల విలువైన లంబోర్ఘిని కారును ఆమెకు కానుకగా పంపించారు. శుక్రవారం ఉదయం లిలాక్ (పర్పుల్) రంగు లంబోర్ఘిని కారు జాన్వీ నివాసానికి చేరుకుంది. ఈ కారుతో పాటు– మరో గిఫ్ట్ ప్యాక్ కూడా ఉంది, దానిపై 'ప్రేమతో, నీ అనన్య' అని రాసి ఉంది. జాన్వీ నివాసానికి కారు చేరుతున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అనన్య విషయానికి వస్తే.. ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పెద్ద కుమార్తె. ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్ బోర్డు డైరెక్టర్లలో ఒకరిగా ఆమె పనిచేస్తున్నారు. కేవలం 17 ఏళ్ల వయసులోనే స్వతంత్ర మైక్రోఫిన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో తన మొదటి సంస్థను స్థాపించారు. ఇది భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న మైక్రోఫైనాన్స్ సంస్థల్లో ఒకటిగా నిలిచింది. మరోవైపు అనన్య బిర్లా, జాన్వీ కపూర్‌లు చాలా కాలంగా స్నేహితులు. ఇటీవల అనన్య బ్యూటీ–ప్రోడక్ట్స్ వ్యాపారంలోకి అడుగుపెట్టినట్లు– ప్రకటించారు. అయితే ఈ బ్రాండ్‌కు జాన్వీ కపూర్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నట్లు సమాచారం. తన బ్రాండ్ కోసం జాన్వీ సహకరిస్తున్నందుకు కానుకగా అనన్య ఈ ఖరీదైన లంబోర్ఘిని కారును జాన్వీకి బహుకరించారని టాక్. జాన్వీ సినిమాల విషయానికి వస్తే.. గతేడాది దేవరతో హిట్టు– అందుకున్న ఈ భామ ప్రస్తుతం రామ్ చరణ్‌తో కలిసి పెద్ది అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నాడు.



# బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్

ఒకవైపు ఎల్2 ఎంపురాన్ సినిమాతో మలయాళ స్టార్ మోహన్ లాల్ విజయం అందుకున్నాడు. పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం పార్ట్ 2గా వచ్చింది. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చి దాదాపు రూ. 250 కోట్లకు పైగా వసుళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తుడరుమ్'. ఈ సినిమాకు మలయాళ పాపులర్ డైరెక్టర్, ఆపరేషన్ జీవా ఫేం తరుణ్ మూర్తి దర్శకత్వం వహిస్తుండగా.. రెజపుత్ర విజువల్ మీడియా సమర్పణలో ఎమ్ రెంజిత్ నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో సీనియర్ నటి శోభన కథానాయికగా నటిస్తుంది. ఇప్పటివరకు మోహన్ లాల్, శోభన కాంబోలో 55 సినిమాలు రాగా.. ఇది 56వ చిత్రంగా రాబోతుంది. మోహన్‌లాల్‌తో చివరిగా 1987లో నటించిన శోభన దాదాపు 38 ఏండ్ల తర్వాత మళ్లీ కలిసి నటిస్తుంది. ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా విడుదల టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. మోహన్ లాల్ ఇందులో టాక్సీ డ్రైవర్‌గా నటిస్తుండగా.. అతడి కారు అనుకోకుండా ఒక సమస్యలో ఇరుక్కుంటుంది. అయితే ఆ సమస్య ఏంటి.. ఆ కారుని వదిలిపెట్టి మోహన్‌లాల్ ఒక్కక్షణం ఎందుకు ఉండలేదు అనేది తెలియాలంటే ఈ సినిమా



# 25న విడుదల కానున్న సారంగపాణి జాతకం

టాలీవుడ్ దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి, బలగం, కోర్టు సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రియదర్శి కాంబోలో ఒక సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. 'సారంగపాణి జాతకం' అంటూ ఈ సినిమా రాబోతుండగా.. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో వచ్చిన జెంటిల్ మన్, 'సమ్మోహనం, చిత్రాలు నిర్మించిన శ్రీదేవి మూవీస్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఏప్రిల్ 18న విడుదల కాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విడుదల తేదీని కూడా వాయిదా వేసింది టీమ్. దీంతో కొత్తగా మరో విడుదల తేదీని ప్రకటించింది. ఈ మూవీను ఏప్రిల్ 25న విడుదల చేయనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో రూప కొడువాయూర్ కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాని శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తుండగా.. వి.కె. నరేష్. తనికెళ్ళ భరణి, అవసరాల శ్రీనివాస్, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూపలక్ష్మి, హర్షిణి , కె.యల్.కె. మణి కీలక పాత్రలలో నటిస్తున్నారు.



# ఈడియట్ పాట రీ క్రియేట్ చేస్తున్న రవితేజ

రవితేజ హీరోగా నటిస్తోన్న 75వ చిత్రం 'మాస్ జాతర' భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శ్రీలీల కథానాయిక. సూర్య దేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ ప్రోమో విడుదలైంది. 'తు మేరా లవర్' అంటూ సాగే ఈ పాటలో రవితేజ.. 'ఇడియట్' సినిమాలోని 'చూపుల్తో గుచ్చి గుచ్చి' పాట ఐకానిక్ స్టెప్పను రీక్రియేట్ చేశారు. ఫుల్ పాట 14న విడుదల కానుంది.



# మహేశ్–రాజమౌళి చిత్రంపై భారీ అంచనాలు

2027 మార్చి 25న విడుదల అంటూ వార్త చక్కర్లు తెలుగు ప్రేక్షకులంతా ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న చిత్రాలో సూపర్ స్టార్ మహేష్ బాబు – రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై భారీ హైప్ ఉంది. కాగా ఈ సినిమాలో ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ముఖ్యపాత్రలో నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తున్నారట. ఆస్కార్ అవార్డు గ్రహిత కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ మూవీని నిర్మాత కె ఎల్ నారాయణ ఇంచుమించు రూ. 1,000 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తున్నారట. రెండు భాగాలుగా తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్ నుండి, తాజాగా మొదటి భాగం విడుదలకి సంబంధించి ఓ వార్త వైరల్ అవుతుంది. రిపోర్ట్ ప్రకారం, ఈ చిత్రాన్ని మార్చి 25, 2027 న విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు– ఫిలిం సర్కిల్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాదు రెండో భాగాన్ని 2029 లో విడుదల చేయాలనుకుంటున్నారట. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ ప్రజంట్ ఈ వార్త వైరల్ అవుతుంది. అంతే కాదు ప్రస్తుతానికి ఆ డేట్‌నే టార్గెట్‌గా పెట్టుకొని సినిమా పనులు కంప్లీట్ చేస్తున్నారట. ఇక దీనిపై మరింత క్లారిటీ రావడం విషయం పక్కన పెడితే.. ఈ న్యూస్ పై కొందరు నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఇంకా సినిమా నుండి ఎలాంటి అప్ డేట్ కూడా రాలేదు అప్పుడే విడుదల తేదీనా? అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఒకవేళ నిజంగానే డేట్ లాక్ చేసినా,

# నన్ను కాదని అనన్య పాండేను తీసుకుంటారా?



అసహనం వ్యక్తం చేసిన హీరోయిన్ నుస్రత్ బాలీవుడ్ హీరోయిన్ నుస్రత్ తాజాగా తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. తనను కాదని తన సినిమా సీక్వెల్ లో అనన్య పాండేను తీసుకోవడం బాధనిపించిందంటూ తెలిపింది. ఆమె చేసిన తాజా కామెంట్స్ బాలీవుడ్ లో సెన్సేషన్ అవుతున్నాయి. అనన్య పాండే గతంలో లైగర్ సినిమాలో నటించింది. ఆ తర్వాత తెలుగులో కనిపించకుండా పోయింది. ఇప్పుడు కేవలం బాలీవుడ్ లో మాత్రమే సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తోంది. అలాంటి అనన్య పాండే తన అవకాశాన్ని కొట్టేసిందంటూ బాలీవుడ్ హీరోయిన్ నుస్రత్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. 'నేను నటించిన సినిమాకు సీక్వెల్ గా వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమాలో నన్నే తీసుకుంటారని ఎంతో నమ్మకం పెట్టు–కున్నాను. కానీ నన్ను వద్దని అనన్య పాండేను తీసుకోవడం చాలా బాధగా అనిపించింది. అవతలిర వారి నిర్ణయాలను మనం కంట్రోల్ చేయలేం కదా.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,